RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -263 పేజీలు - 08 వెల - 04/- సోమవారం 28 జూలై 2025



# సైనికులకు న్యాయసేవ

భారతదేశ చరిత్రలోనే తొలిసారిగా సైనికుల కుటుంబాలకు న్యాయసహాయం అందించనున్నారు. 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన 2025' పేరుతో ఈ కొత్త కార్యక్రమం ద్వారా భారతీయ సైనికులకు సాయం చేయనున్నారు. సొంత ఊళ్లకు దూరంగా దేశం కోసం సేవలందిస్తున్న సైనికులు, తమ కుటుంబ సభ్యులు కొన్నిసార్లు స్థానికంగా న్యాయపరమైన వివాదాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. దాంతో దేశం కోసం సుదూర ప్రాంతాల్లో పోరాడుతున్న సైనికులు స్వగ్రామాలకు రావడం కష్టంగా మారుతుంది. అలాంటివారికి, తమ కుటుంబ సభ్యులకు న్యాయసేవ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (నల్సా) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సూర్యకాంత్ శ్రీనగర్‌లో జరిగిన కార్గిల్ విజయ్ దివాస్ సదస్సులో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తర్వాత ఈమేరకు నిర్ణయం తీసుకోవడం సైనికులకు ఎంతో వెసులుబాటు కల్పిస్తుందని నమ్ముతున్నారు. ఈ ఆపరేషన్ సమయంలో సాయుధ దళాలు చేసిన త్యాగాలను చూసి తీవ్రంగా చలించిపోయానని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. న్యాయవ్యవస్థ వారి శ్రేయస్సుకు మరింత ప్రత్యక్షంగా దోహదపడే మార్గాలను అన్వేషిస్తుందన్నారు. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు.



**ఈ కార్యక్రమం ఉద్దేశం..**

సైనికులు విధుల్లో ఉన్నప్పుడు అపరిష్కృత ఆస్తి వివాదాలు, కుటుంబ కలహాలు, భూ సమస్యలు, ఇతర చట్టపరమైన విషయాల నుంచి ఉపశమనం కలిగించేలా న్యాయసేవ అందిస్తారు.

సైనికులు వృత్తిపరమైన కారణాలతో కోర్టుకు హాజరు కాలేకపోయినా, కోర్టులో కుటుంబాలకు ప్రాతినిధ్యం వహించడానికి నల్సా రంగంలోకి దిగుతుంది.

ఇండియన్ ఆర్మీ, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, ఇతర పారామిలటరీ బలగాలు దీని పరిధిలోకి వస్తారు.

ప్యానెల్ లాయర్లు, పారాలీగల్ వాలంటీర్లకు సులభంగా అందుబాటులో ఉండేలా రాష్ట్రాల్లోని సైనిక్ వెల్ఫేర్ బోర్డులను ఏర్పాటు చేస్తారు.

కేసు పురోగతిని పర్యవేక్షించడానికి, సకాలంలో పరిష్కారాన్ని నిర్ధారించడానికి వీరు తోడ్పాటు అందిస్తారు.

# సరికొత్త మైలురాయిని చేరనున్న ఇస్రో..
# 30న నాసాతో కలిసి తొలిసారిగా నిసార్ మిషన్!

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో త్వరలో సరికొత్త మైలురాయిని చేరుకోనున్నది. నాసాకు చెందిన నిసార్ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపనున్నది. ఈ నెల 30న ఈ ఉపగ్రహాన్ని ఇస్రో ప్రయోగించనున్నది. ఈ విషయాన్ని ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ సైతం ధ్రువీకించారు. ఈ నెల 30న నిసార్ మిషన్‌ను ప్రయోగించనున్నట్లు తెలిపారు. జులై 30న సాయంత్రం 5.40 గంటలకు ఏపీలోని శ్రీహరికోట సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నిసార్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నట్లు నాసా తెలిపింది. ఈ మిషన్ బడ్జెట్ దాదాపు రూ.12,500 కోట్లు. భారత్‌కు చెందిన ఇస్రో, అమెరికాకు చెందిన నాసా సంస్థలు సంయుక్తంగా మిషన్‌ను చేపడుతున్నది. ప్రయోగం నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది.




**కీలకం కానున్న ఉపగ్రహం..**

అత్యాధునిక టెక్నాలజీతో ఈ శాటిలైట్‌ను రూపొందించారు. దాంతో ప్రయోజనాలు సైతం అదేస్థాయిలో ఉంటాయని ఇస్రో వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రకృతి విపత్తుల నిర్వహణ, భూ వాతావరణంలో మార్పులపై అధ్యయనం, సముద్రాలపై అధ్యయనం చేయడంతో పాటు రక్షణ వ్యవహారాల్లోనూ ఈ ఉపగ్రహం కీలకం కాబోతున్నది. రెండుదేశాలు సంయుక్తంగా కలిసి రూపొందించిన శాటిలైట్‌కు నిసార్‌గా నామకరణం చేశారు. నాసా, ఇస్రో పేర్లు వచ్చేలా ఈ పేరు పెట్టారు. ఈ శాటిలైట్‌ను ఇస్రోకు చెందిన జీఎస్ఎల్‌వీ రాకెట్ (%+టాూం-ఖీ%18) మోసుకువెళ్లనున్నది. ఉపగ్రహాన్ని భూమికి 743 కిలోమీటర్ల ఎత్తులో 98.40 డిగ్రీల కోణంలో కక్ష్యలో ప్రవేశపెడుతారు. తొలిసారిగా ఈ శాటిలైట్‌ను సార్ అనే టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఇందులో రెండురకాల రాడాలు ఉంటాయి. నాసా ఎల్ బ్యాండ్, ఇస్రో ఎస్-బ్యాండ్ రాడార్లు ఉంటాయి. ఇవి దట్టమైన అడవుల్లో సైతం సమాచారాన్ని సేకరిస్తాయి. భూమి పొరల్లో కదలికలతో పాటు భూమిపై తేమశాతాన్ని కచ్చితత్వంతో అంచనా వేస్తుంది. అలాగే, ఉపరితల నీటి వనరుల మ్యాపింగ్, విపత్తు నిర్వహణతో పాటు అనేక కీలకమైన రంగాల్లో సేవలు అందిస్తుందని ఇస్రో తెలిపింది. భూకంపాలు, మంచు పలకలల్లో మార్పులతో భూమిలో స్వల్ప పగుళ్లను ఈ ఉపగ్రహం గుర్తిస్తుంది.

**త్వరలో బ్లూబర్డ్-2 మిషన్..**

ఎస్ బ్యాండ్ పేలోడ్‌ను ఇస్రో అహ్మదాబాద్‌లోని ల్యాబ్‌లో అభివృద్ధి చేసింది. ఎల్ బ్యాండ్ పేలోడ్‌ను నాసాకు చెందిన జేపీఎల్ అభివృద్ధి చేసింది. రెండింటిని విలీనం చేస్తూ నిసార్ ఉపగ్రహంలో ఉపయోగిస్తున్నారు. ఈ సాంకేతికత, రాడార్ వ్యవస్థ సహాయంతో ఖచ్చితత్వంతో ఫొటోలు తీయొచ్చు. భూమి ఉపరితం హై రిజల్యూషన్ చిత్రాలు ప్రతిరోజు 12 తీస్తుంది. రెండురాడార్లు మెష్ రిఫ్లెక్టర్ యాంటెన్నా ద్వారా డేటాను సేకరిస్తాయి. ఉపగ్రహం 242 కిలోమీటర్ల వెడల్పు, అధిక స్పేషియల్ రిజల్యూషన్‌తో భూమిని పరిశీలిస్తుంది. ఈ రెండూ భూమిపై పెరుగుతున్న, తగ్గుతున్న చెట్లు, మొక్కల సంఖ్యను గమనిస్తాయని ఇస్రో తెలిపింది. ఇస్రో ఛైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ త్వరలోనే మున్ముందు పెద్ద మిషన్లు చేపట్టనున్నట్లు తెలిపారు. బ్లూబర్డ్ 2 మిషన్ అనే వాణిజ్య ప్రయోగం చేపట్టబోతున్నట్లు తెలిపారు. తొలిసారిగా పీఎల్ఎల్వీ ఎల్-1ని ప్రయోగించబోతున్నట్లు చెప్పారు. దీన్ని ప్రైవేటు పరిశ్రమలు అభివృద్ధి చేస్తున్నాయన్నారు. మోదీ మార్గదర్శకత్వంలో గగన్‌యాన్ మిషన్‌పై పని చేస్తున్నామని.. ఈ ఏడాది జీ-1 రాకెట్‌ను ప్రయోగిఇంచనున్నట్లు తెలిపారు. చంద్రుడిపై మానవయాత్ర గురించి స్పందిస్తూ ప్రధానమంత్రి ఈ ప్రాజెక్టును అధ్యయనం చేయాలని కోరారన్నారు. 2040 నాటికి చంద్రుడిపైకి ఆస్ట్రోనాట్స్‌ను దింపి.. తిరిగి సురక్షితంగా తీసుకురావాలని చెప్పారన్నారు. ఈ విషయంలో పని చేస్తున్నామన్నారు.

# ఇక చాలు.. గాజాలో పని ముగించండి

గాజాలో చేపట్టిన మిలిటరీ ఆపరేషన్‌ను ఉధృతం చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇజ్రాయెల్‌ను కోరారు. అమెరికా ప్రతిపాదించిన కాల్పుల విరమణ ప్రతిపాదనను హమాస్ సంస్థ తిరస్కరించింది. ఈ పరిణామంతో రగిలిపోయిన ట్రంప్.. ఆ సంస్థ కథ ముగించాల్సిందేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. స్కాట్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు ట్రంప్ మాట్లాడుతూ.. "మా ప్రతిపాదనే తిరస్కరిస్తారా?. వాళ్లకు(హమాస్) ఒప్పందం చేసుకోవాలనే ఆలోచన నిజంగా లేనట్లు ఉంది. వాళ్లు చావాలనుకుంటున్నారేమో. గాజాలో దాడులను ఉధృతం చేయండి. ప్రక్షాళన చేయండి?" అంటూ ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి పిలుపు ఇచ్చారాయన. హమాస్ ఒప్పందానికి సిద్ధంగా లేదు. ఎందుకంటే వారు శాంతికి కాకుండా హింసకు కట్టుబడి ఉన్నారు. ఇప్పుడు చివరి బంధీల వద్దకు వచ్చాం. వాళ్లు ఒప్పందం చేయాలనుకోవడం లేదు. వాళ్లను వేటాడాల్సిందే అని ట్రంప్ అన్నారు. ట్రంప్ తరఫున పశ్చిమాసియా దౌత్యవేత్త స్టీవ్ విట్కాఫ్.. ఇజ్రాయెల్- హమాస్ చర్చల నుంచి వెనక్కి తగ్గుతున్నట్లు ప్రకటించారు. ఆ మరుసటిరోజే ట్రంప్ విరుచుకుపడడం గమనార్హం. విట్కాఫ్ ప్రకారం.. ప్రస్తుతానికి ఈ చర్చల నుంచి అమెరికా వెనక్కి తగ్గుతోంది. శాంతి ఒప్పందం పట్ల హమాస్ అంతగా ఆసక్తి చూపించడం లేదు. కొత్త ?వ్యూహం కోసం దోహా నుంచి తిరిగి వాషింగ్టన్ వెళ్తునట్లు తెలిపారాయన. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతూ.. హమాస్ పాలనను ముగించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నామని తెలిపారు. అయితే.. హమాస్ నేత బాసెమ్ నైమ్ మాత్రం, చర్చలు నిర్మాణాత్మకంగా జరిగాయి అని పేర్కొన్నారు. విట్కాఫ్




వ్యాఖ్యలు కేవలం ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఒత్తిడి కలిగించేందుకు చేసినవని విమర్శించారు. మరోవైపు.. మధ్యవర్తులు ఖతార్, ఈజిప్ట్ కూడా చర్చలు సానుకూలంగానే సాగుతున్నట్లు చెబుతున్నాయి. చర్చల్లో కొంత పురోగతి సాధించామని, చర్చలు నిలిపివేయడం సాధారణ ప్రక్రియ అని, అమెరికాతో కలిసి కాల్పుల విరమణ కోసం కోసం ప్రయత్నం కొనసాగిస్తామని చెప్పారు. ఇక.. గాజాలో మానవతా సంక్షోభం తీవ్ర స్థాయికి చేరుకుంది. ఆహార కొరత, బాలలలో పోషకాహార లోపం, వందల మంది ఆకలితో మరణించడంలాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. వంటి సంస్థలు తక్షణ సహాయం అవసరం అని హెచ్చరిస్తున్నాయి. ఇజ్రాయెల్ మాత్రం ఆహారం సరిపడా పంపించామని, ఐరాసనే సరైన పంపిణీ చేయడం లేదని ఆరోపిస్తోంది.

## నాడు స్పీకర్ చేతిలో చివాట్లు తిన్నా




**ఢిల్లీ:** తాను రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్ల నాటి అనుభవాలను, ఓ సంఘటనను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గుర్తు చేసుకున్నారు. ఢిల్లీలో శనివారం నిర్వహించిన సంసద్ రత్న అవార్డుల కార్యక్రమంలో మాట్లాడుతూ.. గతంలో లోక్‌సభ స్పీకర్ సోమనాథ్ ఛటర్జీ తో తొలిసారి భేటీ అయినప్పుడు ఆయనను స్మోకింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరానని, దానికి ఆయన చివాట్లు పెట్టినట్లు వెల్లడించారు. సోమనాథ్ ఛటర్జీ లోక్‌సభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ఆయనను తొలిసారి కలిసినప్పుడు ధూమపానం చేసే ఎంపీల కోసం స్మోకింగ్ రూం ఏర్పాటు చేయాలని కోరానని..దానివల్ల ఆ అలవాటు లేని వారికి ఇబ్బంది కలగదని ఆయనను అభ్యర్థించానని రిజిజు తెలిపారు. దీంతో ఆగ్రహించిన సోమనాథ్ స్పీకర్‌తో జరుగుతున్న మొదటి సమావేశంలో ఇటువంటి విషయాలు చర్చించడానికి వచ్చారా అని తనను తీవ్రంగా మందలించారన్నారు. నాటి నుంచి అత్యున్నత పదవుల్లో ఉన్న వారి దృష్టికి ఎటువంటి సమస్యలు తీసుకువెళ్లాలి, వారితో ఎలా మాట్లాడాలనే విషయాలను తెలుసుకున్నానని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు.

అదే విధంగా ప్రస్తుతం ప్రజలు ఎంపీల వద్దకు వచ్చి వారి వ్యక్తిగత ఫిర్యాదులు, మౌలిక సదుపాయాల కల్పన, చట్టపరమైన సమస్యలు వంటి విషయాలను పరిష్కరించాలని అడుగుతుంటారని అన్నారు. ఎంపీలను కలిసేటప్పుడు ప్రజలు ముఖ్యమైన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే రాజకీయ జీవితంలో ఉన్న వారికి ప్రత్యర్థి పార్టీల నాయకులు శత్రువులు కాదని అన్నారు. ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలందరినీ తాను సహోద్యోగులుగానే భావిస్తానని చెప్పారు.

## హిరాకుడ్ జలాశయానికి వరదపోటు

**ఒడిశా, భువనేశ్వర్:** హిరాకుడ్ జలాశయంలో వరద నీటి ఉధృతి పెరుగుతుంది. ఈ జలాశయం గరిష్ట నీటి మట్టం పరిమితి 630 అడుగులు కాగా ప్రస్తుతం 609.39 అడుగుల నీటి మట్టం కొనసాగుతుంది. నీటి మట్టం నియంత్రణలో భాగంగా అంచెలంచెలుగా వరద నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయం ఎడమ వైపు 13, కుడి వైపు ఏడు.. మొత్తం మీద 20 గేట్లు తెరిచి వరద నీటిని విడుదల చేస్తున్నారు.

జలాశయం లోనికి ప్రతి సెకన్‌కు 2.51 లక్షల క్యూసెక్కులు ప్రవహిస్తుండగా సెకనుకు 2.75 లక్షల క్యూసెక్కులు వరద నీరు విడుదల చేస్తున్నారు. వరద ఉధృతి దృష్ట్యా మిగిలిన గేట్లు తెరిచే విషయం ఖరారు చేస్తారని జల వనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ తెలిపారు. గురువారం నుంచి పలు చోట్ల ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. 15 జిల్లాల 43 మండలాల్లో 50 మిల్లీమీటర్లు పైబడి వర్షపాతం నమోదు అయినట్లు విభాగం సమాచారం. ఇదే పరిస్థితి కొనసాగితే నదుల్లో నీటి మట్టం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం అన్ని నదుల నీటి మట్టం ప్రమాద సంకేతం దిగువన కొనసాగుతుందని సమాచారం.

## ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై భారీ ప్రమాదం



**ముంబై:** వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై పెద్ద ప్రమాదం జరిగింది. 20 వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరు మరణించారు. సుమారు 16 మంది గాయపడ్డారు. మహారాష్ట్రలోని పుణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం సాయంత్రం ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేలోని సొరంగం ప్రవేశద్వారం వద్ద పెద్ద ప్రమాదం సంభవించింది. హైవేలోని లోనావాలా-ఖండాల ఘాట్ వద్ద కంటైనర్ వాహనం బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. నియంత్రణ కోల్పోయిన ఆ కంటైనర్ ముందున్న ఒక వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. దీంతో ముందున్న పలు వాహనాలు వరుసగా ఢీకొన్నాయి. పలు కార్లతో సహా సుమారు 20 వాహనాలు దెబ్బతిన్నాయి. కాగా, ఈ భారీ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా సుమారు 16 మంది గాయపడ్డారు. వారిని వెంటనే అంబులెన్స్‌లలో ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో ఆ ఎక్స్‌ప్రెస్‌వే పలు గంటలపాటు వాహనాలు నిలిచిపోయాయి. 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మరోవైపు పోలీసులు, ఎమర్జెన్సీ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ధ్వంసమైన వాహనాలను రోడ్డు పక్కకు తొలగించారు. ట్రాఫిక్ జామ్‌ను క్లియర్ చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు చాలా శ్రమించారు. వాహనాల రద్దీ తగ్గించడానికి ఇతర మార్గాల ద్వారా ట్రాఫిక్‌ను మళ్లించారు. కాగా, ముంబై-పుణే ఎక్స్‌ప్రెస్‌వేపై జరిగిన భారీ ప్రమాదానికి సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# రాజీనామాపై మరోసారి స్పందించిన రాజాసింగ్

ఇటీవలే బీజేపీకి గుడ్ బై చెప్పిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్
తన రాజీనామా వెనుక ఎలాంటి కుట్రలేదని వెల్లడి
అన్నీ ఆలోచించే రాజీనామా చేశానని స్పష్టీకరణ



హైదరాబాదులోని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఇటీవలే బీజేపీకి రాజీనామా చేయడం తెలిసిందే. బీజేపీ హైకమాండ్ చెబితే, ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని వెల్లడించారు. తాజాగా ఆయన తన రాజీనామాపై మరోసారి స్పందించారు. తన రాజీనామా వెనుక ఎలాంటి కుట్ర లేదని స్పష్టం చేశారు. ఎవరి వల్ల పార్టీకి డ్యామేజి జరిగిందో, ఆ విషయాన్ని పార్టీ అధిష్ఠానానికి చెప్పడానికి ప్రయత్నించానని వెల్లడించారు. లక్షల మంది కార్యకర్తలు బీజేపీ కోసం తమ జీవితాలను త్యాగం చేశారని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఒక యోధుడు కావాలి అని అన్నారు. కేంద్రమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా తనకు ఫోన్ చేయలేదని, ఆయన ఫోన్ చేసేంతటి పెద్ద వ్యక్తిని కానని రాజాసింగ్ అన్నారు. తాను మళ్లీ బీజేపీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నానని, అందుకే కార్యకర్తల బృందాన్ని బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి పంపానని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని రాజాసింగ్ స్పష్టం చేశారు. తాను అన్ని విధాలుగా ఆలోచించిన తర్వాతే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -263 పేజీలు - 08 వెల - 04/- సోమవారం 28 జూలై 2025

# కొత్త ఆలోచనలుంటే నాకు పంపండి..



**న్యూ ఢిల్లీ,జూలై 27 ఆంధ్ర ప్రగతి:** ప్రధాని నరేంద్ర మోదీ నెలవారీ కార్యక్రమం 'మన్ కీ బాత్' 124 ఎపిసోడ్‌లో జాతినుద్దేశించి మాట్లాడారు. విజ్ఞానం, క్రీడలు, సంస్కృతిక, భారత్ సాధించి విషయాలపై ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో భారత్‌లో చాలా విశేషాలు చోటు చేసుకున్నాయని.. అవన్నీ ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. ఇటీవల శుభాన్షు శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లి.. భూమిపైకి చేరుకోగానే దేశమంతా ఆనందంతో, గర్వంతో నిండిపోయిందని మోదీ పేర్కొన్నారు. చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండింగ్ చేసిన మిగతా4లో...

# ఎన్ఆర్ఐలే రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లు



**చంద్రబాబుపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వసనీయతే ఆంధ్రప్రదేశ్‌కు అతిపెద్ద పెట్టుబడి: సింగపూర్ లో నారా లోకేశ్**

**సింగపూర్ లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు, లోకేశ్**

**తెలుగు డయాస్పొరాతో లోకేశ్ సమావేశం**

సింగపూర్ **జూలై 27 ఆంధ్ర ప్రగతి:** ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో ప్రవాస భారతీయులు (ఎన్ఆర్ఐలు) కీలక పాత్ర పోషించాలని, వారే రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. మిగతా4లో...



**సింగపూర్ లో పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు**

**తెలుగు డయాస్పోరాతో భారీ కార్యక్రమం**

**పెద్ద ఎత్తున హాజరైన తెలుగువారు**

**ఉత్సాహంగా ప్రసంగించిన చంద్రబాబు**

# జన్మభూమి కోసం నిలవండి

## సింగపూర్ లో తెలుగువారికి చంద్రబాబు పిలుపు



సింగపూర్ **జూలై 27 ఆంధ్ర ప్రగతి:** విదేశాల్లో స్థిరపడి... సంపద సృష్టిస్తున్న తెలుగు వాళ్లు జన్మభూమిని మరిచిపోకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఐదు రోజుల సింగపూర్ పర్యటనలో భాగంగా తొలి రోజున ఆదివారం స్థానికంగా ఉన్న వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో తెలుగు డయాస్పొరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సింగపూర్ సహా మలేషియా, థాయ్ ల్యాండ్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా దేశాల్లో స్థిరపడ్డ తెలుగు ప్రజలు హాజరయ్యారు. సీఎం సభా ప్రాంగణానికి రాగానే సభకు హాజరైన వారంతా లేచి నిలబడి హర్షధ్వానాలు చేశారు. మా తెలుగు తల్లి గీతాలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం తెలుగుదనం ఉట్టిపడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చంద్రబాబు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని.. తన సింగపూర్ పర్యటన ఉద్దేశ్యాలను వివరించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రపంచంలో మారుతున్న పరిణామాలను తెలుగు ప్రజలు అందిపుచ్చుకున్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు తెలుగు ప్రజల జీవితాలను మార్చాయి. ప్రపంచవ్యాప్తంగా 120 పైగా దేశాల్లో తెలుగు ప్రజలు స్థిరపడ్డారు. ఏ దేశానికైనా వెళ్లి గట్టిగా తెలుగులో మాట్లాడితే, అక్కడున్న తెలుగు వారు ఓ పది నిమిషాల్లోనే పోగయ్యే పరిస్థితి వచ్చేసింది.

మిగతా4లో...



**పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అత్యంత అనుకూలం: చంద్రబాబు**

**డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీలో విస్తృత అవకాశాలు**

**సింగపూర్‌లో భారత హై కమిషనర్‌తో భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**సింగపూర్‌లో సీబీఎన్ బ్రాండ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్న హైకమిషనర్ శిల్పక్ అంబులే**

**ఏపీలో పెట్టుబడులకు సింగపూర్ కంపెనీలు ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడి**

# ప్రభుత్వం నడపడానికి దమ్ముండాలి



## తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుంది: కెటిఆర్

**భూపాలపల్లి,జూలై 27 ఆంధ్ర ప్రగతి:** భూపాలపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన సభలో మాట్లాడిన కేటీఆర్, రైతులకు ఎంతో మేలు చేసిన కేసీఆర్ హయాంలో రూ.70 వేల కోట్ల మేర రైతుబంధు సాయం అందించామన్నారు. కానీ ఇప్పుడు ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే రైతుబంధు వర్తిస్తోందని ఆయన ఆరోపించారు.తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ కొనసాగుతుందని కేటీఆర్ మిగతా4లో...

# కాంగోలో చర్చి ప్రాంగణంలో దాడి..

## - 21 మంది మృతి



**కాంగో, జూలై 27 ఆంధ్ర ప్రగతి:** :తూర్పు కాంగోలో దారుణం చోటు చేసుకుంది. ఇస్లామిక్ స్టేట్ ప్రేరేపిత తిరుగుబాటుదారులు కొమండలోని క్యాథలిక్ చర్చి ప్రాంగణంలో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. పలు ఇళ్లు, దుకాణాలను తిరుగుబాటుదారులు తగలబెట్టారు. తెల్లవారు ఝామున 1 గంటల ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. ఈ దాడికి పాల్పడింది అల్లైడ్ డెమెక్రాటిక్ ఫోర్స్‌కు మిగతా4లో...

# కలాం ఆలోచనలు యువతకు స్ఫూర్తిదాయకం..

## - మిస్సైల్ మ్యాన్‌కు మోదీ నివాళి..!



2లో

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జర్నలిస్ట్ రానా అయ్యూబ్..

**హైదరాబాద్,జూలై 27 ఆంధ్ర ప్రగతి:** : ప్రముఖ దర్యాప్తు జర్నలిస్ట్, రచయిత రానా అయ్యూబ్ నేడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో కలిశారు. భారతదేశం సంబంధించిన రాజకీయ, సామాజిక అంశాలపై రాసే తన తదుపరి పుస్తకానికి సంబంధించిన సమాచారం సేకరణలో భాగంగా ఈ సమావేశం జరిగినట్లు సమాచారం.వాషింగ్టన్ పోస్ట్ అభిప్రాయ మిగతా4లో...



# సమాజాభివృద్ధి ప్రతి పౌరుని సామాజిక బాధ్యత

- విధులు, బాధ్యతలను నిర్వర్తిం చకుండా హక్కులను అనుభవిం చలేరు
- 'హెచ్ ఎన్ ఎస్ చికిత్సాలయ్' ప్రారంభోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



**హైదరాబాద్,జూలై 27 ఆంధ్ర ప్రగతి:** సమాజాన్ని అభివృద్ధి చేయడం సమా జంలోని ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర గ వర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. అం దులో భాగంగా వివిధ వర్గాల సం ఘాలు, స్వచ్ఛంధ సేవా సంస్థలు ఎ వరి శక్తి మేరకు వారు సేవా కార్యక్ర మాలను కొనసాగించా లన్నారు. హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్. ఎ న్.ఎస్ ) వారి సభ్యులతో పాటు మిగతా4లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# జన్మభూమి కోసం నిలవండి

ప్రపంచంలోని చాలా దేశాలకు తెలుగు వాళ్లు వెళ్లడమే కాదు.. ఆయా దేశాల్లోని స్థానికులకంటే ఎక్కువగా సంపాదిస్తున్నారు. అమెరికాలో ఉండే స్థానికులకంటే.. తెలుగు వారి తలసరి ఆదాయం చాలా ఎక్కువగా ఉంది. సత్య నాదెళ్ల లాంటి వాళ్లు మైక్రోసాఫ్ట్ లాంటి ప్రముఖ కంపెనీలకు సీఈఓలుగా ఉన్నారు. ప్రపంచంలోని చాలా కంపెనీలకు సేవలు అందిస్తూ... మన తెలుగు వాళ్లు వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. సింగపూర్ లో 40 వేల మంది తెలుగు వాళ్లు నివాసం ఉంటున్నారు.

తెలుగు వాళ్లు ఏయే దేశాల్లో స్థిర పడ్డారో.. ఆ దేశం వారికి కర్మభూమి... అవకాశాలు కల్పించిన ఆ దేశాభివృద్ధి కోసం పని చేయాలి. అదే సమయంలో పుట్టిన గడ్డను తెలుగు వాళ్లు మరువకూడదు. భారతదేశం... ఆంధ్రప్రదేశ్ వారి జన్మభూమి. ఆ జన్మభూమి అభివృద్ధి కోసం తెలుగు వాళ్లు పనిచేయాలి. పెట్టుబడులు పెట్టాలి. అక్కడి పేదలకు చేయూత అందించాలి. భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు కట్టిన పన్నులతో మీరు ఈ స్థాయికి ఎదిగారు... ఎన్నో అవకాశాలు పొందారు. కాబట్టి జన్మభూమి అభివృద్ధికి కృషి చేయడం... పెట్టుబడులు పెట్టడం అనేది బాధ్యతగా తీసుకోవాలి. నేను ఏ దేశం వెళ్లినా... అక్కడి తెలుగు వారిని తప్పకుండా కలుస్తాను" అని సీఎం చెప్పారు.

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పర్యటన తొలిరోజున ఏపీఎన్ఆర్ టీ భాగస్వామ్యంతో ఏర్పాటైన తెలుగు డయాస్పొరా కార్యక్రమంలో పాల్గొన్నారు. సింగపూర్ తో పాటు, పొరుగున్న మరో ఐదు దేశాల నుంచి తెలుగు ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరుకావడంతో చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరంగా ప్రసంగించారు. "సింగపూర్ దేశం అంటే నాకు చాలా అభిమానం... గౌరవం. నీతి, నిజాయతీలకు సింగపూర్ దేశం నిలువెత్తు నిదర్శనం. ఈ దేశంలో అవినీతి తక్కువ. సింగపూర్ రోడ్ల మీద ఒక్క కాగితం ముక్క కూడా కన్పించదు. చాలా కాలం క్రితమే చెత్తను కూడా ఎనర్జీగా కన్వర్ట్ చేసే విధానాన్ని సింగపూర్ ఆచరణలో పెట్టింది. అదే తరహా విధానాన్ని హైదరాబాద్ నగరంలో అమలు చేశాను. చాలా మంది రాజకీయ నేతలు సింగపూర్ వచ్చి ఎంజాయ్ చేసి వెళతారు. కానీ ఏపీ సీఎం మాత్రం ఇక్కడికి వచ్చి తాను చేసిన మంచి పనులను అమలు చేస్తున్నారని సింగపూర్ దేశ మాజీ ప్రధాని లీ క్వాన్ యూ చెప్పారు. ఇలాంటి సింగపూర్ ప్రభుత్వంతో ఏపీకి గ్యాప్ వచ్చింది.

నేను అడిగిన వెంటనే ఉచితంగా అమరావతి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి సింగపూర్ ప్రభుత్వం అంగీకరించింది. సింగపూర్ ప్రభుత్వం చాలా దేశాల్లో టౌన్ షిప్ లు కట్టింది. కాబట్టి సీడ్ క్యాపిటల్ నిర్మాణం సింగపూర్ ప్రభుత్వానికే అప్పగించాను. కానీ 2019లో ప్రభుత్వం మారి సింగపూర్ ను తప్పు పట్టే పరిస్థితి తీసుకువచ్చారు. వాటిని సరిదిద్ది... రికార్డులు సరి చేయడానికే సింగపూర్ వచ్చాను. ఏపీ బ్రాండును సింగపూర్ లో తిరిగి నెలకొల్పడానికే వచ్చాను. మన రాష్ట్రంలో ఏ ఒక్కరు తప్పు చేసినా... తెలుగు వాళ్లే చేశారంటారు. ఆ అభిప్రాయాన్ని... సింగపూర్ ప్రభుత్వంలో, సింగపూర్ కంపెనీల్లో తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాను. సింగపూర్ కు కలిగిన అసౌకర్యానికి బాధపడుతున్నానని వారికి చెబుతున్నాను.

సింగపూర్ ప్రభుత్వం మళ్లీ సీడ్ క్యాపిటల్ నిర్మాణానికి ముందుకు రాకపోవచ్చు. జరిగిన వాస్తవాలను మాత్రం వారికి తెలియచేస్తాను. 2019లో కూడా మన ప్రభుత్వమే కొనసాగి ఉంటే.. అమరావతి సింగపూర్ స్థాయికి చేరేది. కానీ 2019 ఎన్నికల్లో గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇలాంటి పొరపాట్లు రాకుండా చూసుకోవాలి. ఈ బాధ్యత నా మీదే కాదు... మీ మీద కూడా ఉంది" అని చంద్రబాబు భావోద్వేగంగా స్పందించారు.

**పెట్టుబడులతో రండి**

"గతంతో పోల్చుకుంటే ఇప్పుడు సాంకేతికంగా చాలా అంశాలు అందుబాటులోకి వచ్చాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ప్రకటించాం. సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. ఏపీలో 20 పోర్టులు వస్తాయి.. 15-20 ఎయిర్ పోర్టులకు అవకాశం ఉంది. ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్, టాటా సంస్థలతో కలిసి పని చేస్తున్నాం. చాలా మంది తెలుగు వాళ్లు విదేశాల్లోని ప్రముఖ సంస్థల్లో కీలక స్థానాల్లో ఉన్నారు. ఇలాంటి వారు తమ అనుభవాన్ని ఏపీకి అందించవచ్చు. పీ4 కార్యక్రమం ద్వారా పేదరికాన్ని తగ్గించేందుకు నో పావర్టీ మిషన్ ప్రారంభించాను. మీ మీ గ్రామాల్లోని పేదలను దత్తత తీసుకోండి. విదేశాల్లో స్థిరపడిన తెలుగు వాళ్లు.. పీ4లో భాగస్వాములుగా ఉంటే.. నాకు అంతకు మించిన ఆనందం వేరొకటి ఉండదు.

**ఏపీలో వెంకన్న ఉండడం మన అదృష్టం**

"తిరుపతి బాలాజీ మన రాష్ట్రంలో ఉండడం అదృష్టం. ఎన్ని కష్టాలున్నా.. వేంకటేశ్వరస్వామిని తలుచుకుని సంకల్పం తీసుకుంటే సమస్య పరిష్కారమై పని అయిపోతుంది. ఎన్నార్టీలకు తిరుమల వెంకన్న దర్శనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తాం. ప్రతి దేశ రాజధానిలో వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉండాలి. సింగపూర్ నుంచి ఏపీలోని విజయవాడ, విశాఖ, తిరుపతికి నేరుగా విమానాలు వచ్చేలా చేస్తాం. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతాం. సింగపూర్ లో బెంగాలీ, హిందీ, తమిళ్ రెండో భాషగా ఉన్నాయి. తెలుగు కూడా రెండో భాషగా పెట్టాలని కోరుతున్నాను. ఇక్కడే ఉన్న భారత హైకమిషనర్ ఈ మేరకు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను" అని చంద్రబాబు చెప్పారు.

**సరైన నాయకుడు ప్రధాని మోదీనే**

"ప్రస్తుతం భారత దేశానికి ప్రజలే ఆస్తి. గతంతో పోల్చుకుంటే ప్రపంచ వ్యాప్తంగా భారత దేశానికి గౌరవం పెరిగింది. ఈ సమయంలో దేశానికి సరైన నాయకుడుగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వహిస్తున్నారు. దేశంలో చాలా మంది ప్రధానులు... చాలా మంది సీనియర్ లీడర్లను చూశాను. రైట్ టైమ్, రైట్ ప్లేస్, రైట్ లీడర్ నరేంద్ర మోదీ. మోదీ మనకు పెద్ద వరం. అమెరికాకు చెందిన ఓ సంస్థ చేసిన సర్వేలో మోదీ ప్రపంచంలోనే పాపులర్ లీడరుగా నెంబర్-1 స్థానంలో నిలిచారు. ప్రధానికి 75 శాతం అప్రూవల్ రేటింగ్ ఉంది. దేశానికి గుర్తింపు, సుస్థిరత మోదీ వల్లే వచ్చింది. ఇలాంటి సమయంలో ఆకాశమే హద్దుగా దూసుకెళ్లాలి. నరేంద్ర మోదీ వికసిత్ భారత్ నినాదంతో వెళుతన్నారు. నేను స్వర్ణాంధ్ర సంకల్పంతో ముందుకెళుతున్నాను" అని అన్నారు.



# ఎన్ఆర్ఐలే రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లు

సింగపూర్‌లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చంద్రబాబుపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వసనీయతే ఆంధ్రప్రదేశ్‌కు అతిపెద్ద పెట్టుబడి అని లోకేశ్ ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐలు) కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటిలో సింగపూర్ నుండే అధిక శాతం వస్తున్నాయని మంత్రి లోకేష్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి మొత్తం 81.04 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వస్తే, అందులో సింగపూర్ నుండి దాదాపు 14.94 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయని, ఇది



మొత్తం ఎఫ్‌డీఐలలో 19 శాతం అని ఆయన వెల్లడించారు. ఈ పెట్టుబడుల్లో అధికశాతం ఆంధ్రప్రదేశ్‌కు వస్తే, రాష్ట్రం మరో సింగపూర్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రవాస భారతీయులను 'మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్' (అత్యంత విశ్వసనీయ భారతీయులు-ఎంఆర్ఐ) అని అభివర్ణించారు. సింగపూర్‌లోని తెలుగువారి ఉత్సాహం అద్భుతమని, విమానాశ్రయంలో దిగినప్పటి నుంచి తెలుగు ప్రవాసుల సమావేశం వరకు ఎక్కడ చూసినా తెలుగువారే కనిపించారని, సింగపూర్‌లో ఉన్నానా లేక సింహాచలంలో ఉన్నానా అన్నంత సందేహం కలిగిందని లోకేశ్ చమత్కరించారు. ప్రపంచంలో ఏ దేశానికి వెళ్ళినా తెలుగువారి ఆధిపత్యం కనిపిస్తోందని, సింగపూర్‌ను శాసించేది కూడా తెలుగువారేనని ఆయన అన్నారు. లీ క్వాన్ యూ తనకు ఆదర్శవంతమైన నాయకుల్లో ఒకరని, ఆయన సింగపూర్‌ను గ్లోబల్ ఎకనామిక్ పవర్‌హౌస్‌గా మార్చారని గుర్తు చేసుకున్నారు.

# కొత్త ఆలోచనలుంటే నాకు పంపండి..

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత దేశంలో ఓ ప్రత్యేకమైన శాస్త్రీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. ప్రస్తుతం పిల్లలు సైతం స్పేస్‌సైన్స్‌పై ఆసక్తి చూపుతున్నారన్నారు. ఇన్‌స్పైర్ మనక్ అభియాన్ గురించి ప్రధాని మాట్లాడారు. ఈ పథకం విద్యార్థులను ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించే కార్యక్రమని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి ఐదుగురిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ప్రతి విద్యార్థి ఓ కొత్త ఆలోచనతో వస్తారని.. ఇప్పటి వరకు ఇందులో లక్షలాది మంది చేరారన్నారు. చంద్రయాన్-3 విజయం తర్వాత ఈ సంఖ్య రెట్టింపయ్యిందని చెప్పారు. భారత్‌లో ఐదేళ్ల క్రితం దేశంలో 50 కంటే తక్కువ స్పేస్ స్టార్టప్స్ మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం స్పేస్ రంగంలో 200 కంటే ఎక్కువ స్టార్టప్స్ ఉన్నాయని వివరించారు. ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటామ న్నారు. దీన్ని ఎలా జరుపుకుంటారు? కొత్త ఆలోచన లను నమో యాప్ ద్వారా తనకు తెలియజేయాలని కోరారు. భారత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటుతున్నారన్నారు. ఇటీవలి ఇంటర్నేషనల్ కెమిస్ట్రీ ఒలింపియాడ్‌లో దేవేష్ పంకజ్, సందీప్ కూచి, దేవదత్ ప్రియదర్శి, ఉజ్వల్ కేసరీలు మెడల్స్ సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చారన్నారు. అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో భారత విద్యార్థులు మూడు బంగారు, రెండు వెండి, ఒక కాంస్య పతకాన్ని గెలిచారన్నారు.ముంబయిలో వచ్చే నెల జరుగబోయే ఆస్ట్రానమి, ఆస్ట్రోఫిజిక్స్ ఒలింపియాడ్ జరుగనుందని చెప్పారు. ఇది అతిపెద్ద ఒలింపియాడ్ అవుతుందన్నారు. భారత్ ఇప్పుడు ఒలింపిక్స్, ఒలింపియాడ్‌లో ముందుకెళ్తోందన్నారు. యునెస్కో 12 మరాఠా కోటలను ప్రపంచవారసత్వ స్థలాలుగా గుర్తించిందని.. ఇందులో 11 మహారాష్ట్రలో, ఒకటి తమిళనాడులో ఉన్నాయన్నారు. సల్హేర్ కోటలో మొఘలులు ఓడిపోయారని.. ఛత్రపతి శివాజీ మహారాజ్ శివనేరిలో జన్మించారన్నారు. ఖండేరిలో సముద్రం మధ్యలో ఒక కోట ఉందని.. శత్రువు ఆయనను ఆపాలని కోరుకున్నా.. శివాజీ మహారాజ్ అసాధ్యాన్ని సాధ్యం చేశాడని తెలిపారు. ప్రతాప్‌గఢ్ కోటలో అఫ్జల్ ఖాన్ ఓడిపోగా.. విజయదుర్గ్‌లో రహస్య సొరంగాలున్నాయని.. ఛత్రపతి శివాజీ మహారాజ్ దూరదృష్టికి ఈ కోట సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. తాను రాయ్‌గఢ్ సందర్శించిన సమయంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ముందు నమస్కరించే అవకాశం తనకు లభించిందని తెలిపారు.

# సమాజాభివృద్ధి ప్రతి పౌరుని సామాజిక బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు కనీస చార్జీలతో వైద్య సేవ లందించడం అభినందనీయమ న్నారు. సికింద్రాబాద్, కంటోన్మెంట్, సిక్ విల్లేజ్ లో హర్యాణా నాగరిక్ సంఘ్ (హెచ్ ఎన్.ఎస్) ఆధ్వర్యం లో నూతనంగా ఏర్పాటు చేసిన 'హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్'ను గ వర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ ఛైర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ అధ్యక్షతన జరిగిన సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పార్లమెంట్ సభ్యు లు ఈటల రాజేందర్, హెచ్.ఎన్.ఎ స్ అధ్యక్షులు పదమ్ జైన్, సలహా దారులు రామ్ గోయల్, హెచ్. ఎన్ ఎస్ చికిత్సాలయ్ అధ్యక్షులు పు రుషోత్తం అగర్వాల్, సికింద్రాబాద్ కంటోన్ బోర్డ్ సభ్యురాలు బి.నర్మద మల్లిఖార్జున్ తదితరులు ప్రసంగించారు.సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్ర సంగిస్తూ సమాజం లేకుండా మ ను షుల మనుగడ అసాధ్యమని, స మాజం శక్తివంతంగా ఉంటేనే ప్ర జలు శక్తివంతంగా ఉంటారన్నారు. దేశ ప్రగతికి వైద్య సేవలు పునాది లాంటివని, కులం, మతం, ప్రాంతం, భాష అనే బేధాలు లేకుండా వైద్య సేవలు ప్రజలందరికీ అందాలన్నా రు. రాజ్యాంగం ప్రకారం ప్రజలందరి కీ హక్కులు, విధులు ఉంటాయని, కానీ సమాజంలోని కొంత మంది తాము నిర్వర్తించే విధులను విస్మ రి స్తూ హక్కులను మాత్రమే అడుగు తున్నారన్నారు.ప్రజలు సమాజంలో తమ విధులు, బాధ్యతలను నిర్వర్తించకుండా హ క్కులను అనుభవించలేరని గవర్న ర్ స్పష్టం చేశారు. సమాజంలో అ త్యవసరమైన వైద్య సేవలను అం దించడంలో ప్రభుత్వ యంత్రాంగం తో పాటు హెచ్.ఎన్.ఎస్ చికిత్సాల య్ లాంటి స్వచ్ఛంధ సేవా సం స్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని, అందు కోసం రాజ్ భవన్ ద్వారాలు ఎల్ల ప్పుడూ తెరిచే ఉంటాయని గవ ర్నర్ చెప్పారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ చై ర్మన్ అంజనీకుమార్ అగర్వాల్ మా ట్లాడుతూ చికిత్సాలయ్ హెచ్.ఎ న్.ఎస్ సొసైటీ సభ్యులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల వారికి కనీస చార్జీలతో వైద్య సేవలు, వైద్య పరీక్షలను అందించనున్నట్లు ప్రక టించారు. త్వరలోనే ఎం.ఆర్.ఐ తదితర ఆధునాతన వైద్య పరీక్ష లను కూడా ప్రజలకు అందుబా టులోకి తీసుకువస్తామని వెల్లడిం చారు. ప్రభుత్వం జారీచేసిన తెల్ల రేషన్ కార్డుదారులకు తమ చికిత్సా లయ్ ఉచితంగా వైద్య సేవలను అందించేందుకు చర్యలు చేపడతా మన్నారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సా లయ్ అధ్య క్షులు పురుషోత్తం అగర్వాల్ మా ట్లాడుతూ భవిష్యత్లో చికి త్సాల య్ లో మరిన్ని వైద్య సేవలు అం దించేందుకు ప్రణాళికలు రూ పొం దిస్తున్నామన్నారు. హెచ్.ఎన్. ఎస్ ఆసుపత్రిలో నిర్వహించే వైద్య పరీ క్షలను కార్పొరేట్ ఆసుపత్రులు కూ డా గుర్తించి ధృవీకరించే విధంగా, వి విధ రకాల ఉద్యోగులకు ఉండే బీ మా కార్డుదారులకు కూడా అవసర మైన వైద్య సేవలు అందించేందుకు ఒప్పందాలను కుదుర్చుకోనున్నట్లు ఆయన చెప్పారు. హెచ్.ఎన్.ఎస్ చికిత్సాలయ్ ప్రధాన కార్యదర్శి దీ పక్ బింగ్రాజ్ ఉపాధ్యక్షులు సుశీల్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి సం దీప్ మిట్టల్, కోశాధికారి నారాయ ణ్ చౌదరి, హర్యాణా సేవా సంఘం అధ్యక్షులు రాజేందర్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగోలో చర్చి ప్రాంగణంలో దాడి..

(మొదటి పేజీ తరువాయి)

చెందిన వారిగా గుర్తించారు."తిరుగుబాటుదారులు జరిపిన కాల్పుల్లో చర్చి లోపల, బయట కలిపి 21 మంది మరణించారు. మూడు దహనమైన మృతదేహాలను గుర్తించాము. పలు ఇళ్లు కూడా దహనమయ్యాయి. మిగిత మృతదేహాల కోసం గాలింపు కొనసాగుతుంది" అని డియుడోన్నే దురాంతబో అనే కొమండ సివిల్ సొసైటీ కోఆర్డినేటర్ తెలిపారు. అయితే కాంగో ఆర్మీ మాత్రం మృతుల సంఖ్యను తక్కువగా వెల్లడించింది. చర్చి దగ్గర జరిగిన కాల్పుల్లో 10 మంది మృతి చెందారని లెఫ్టినెంట్ జూల్స్ న్గోంగో వెల్లడించారు.

# కలాం ఆలోచనలు యువతకు స్ఫూర్తిదాయకం..

## ● మిస్సైల్ మ్యాన్‌కు మోదీ నివాళి..!

**జూలై 27 ఆంధ్ర ప్రగతి:** :భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలా వర్ధంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. కలాం గొప్ప శాస్త్రవేత్త, మార్గదర్శి, నిజమైన దేశభక్తుడని ప్రధాని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు ఇప్పటికీ దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తా యన్నారు. బలమైన, అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించడానికి దోహదపడేలా వారిని ప్రోత్సహిస్తాయన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. ఆయనను స్ఫూర్తిదాయకమైన దార్శనికుడని, జాతి పట్ల ఆయన అంకితభావం ఆదర్శప్రాయమైందన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 2002 నుంచి 2007 వరకు భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారు. రాజకీయ పార్టీలు, సాధారణ ప్రజల నుంచి అపారమైన గౌరవం పొందిన దేశాధ్యక్షుల్లో ఆయన ఒకరు. ఆయన సాధారణ జీవితాన్ని గడిపారు. శాస్త్రవేత్తగా ఆయన భారతదేశ రక్షణ పరిశోధన, మిస్సైల్ కార్యక్రమాలను కొత్త శిఖరాలను తీసుకెళ్లారు. డాక్టర్ కలాం ఆలోచనలను యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కలాం ఆలోచనలు, జీవిత తత్వశాస్త్రం దేశంలోని యువత మెరుగైన పౌరులుగా మార్చేందుకు, జాతి నిర్మాణంలో పాల్గొనేందుకు నిరంతరం ప్రేరణగా నిలుస్తాయన్నారు. 2020 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది కలాం కల అని, ఆ దిశగా ముందుకు సాగడం మన కర్తవ్యమని కూడా మోదీ అన్నారు. డాక్టర్ కలాం వర్ధంతి సందర్భంగా యావత్ దేశం ఆయనకు నివాళులర్పిస్తున్నది. 2015 జులై 27న షిల్లాంగ్‌లో ఉపన్యాసం చేస్తూ ఆయన ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

# ప్రభుత్వం నడపడానికి దమ్ముండాలి

(మొదటి పేజీ తరువాయి)

ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో కరోనా వంటి సంక్షోభం వచ్చినా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఎప్పుడూ ఆగలేదని గుర్తుచేశారు. ఇప్పటి కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కోసం క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని విమర్శించారు.ఒక్కో ఆధార్ కార్డు మీద ఒక్క యూరియా బస్తా మాత్రమే ఇస్తున్నారని, ఓ మహిళపై రెండు బస్తాలు ఎక్కువ తీసుకుందన్న కారణంతో నాన్‌బెయిలబుల్ కేసు పెట్టారన్నారు. నల్లబెల్లి గ్రామానికి చెందిన ఆ మహిళ తన, భర్త, కొడుకు ఆధార్ కార్డులు చూపించి మూడు బస్తాలు తీసుకుందన్నందుకు అరెస్టు కావడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని కేటీఆర్ ఆరోపించారు. ఏడాదికి రూ.20,000 కోట్ల బడ్జెట్ బీసీల సంక్షేమానికి కేటాయిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. అలాగే 42 శాతం రిజర్వేషన్ల వాగ్దానం కూడా ఓ మోసమేనని విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేయడం చేతకావడం లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. తెలంగాణ ఉన్నంతకాలం బీఆర్ఎస్ ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎవరితోనూ కలిసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. లంకె బిందెలు, గల్లా పెట్టెలు కాదు.. ప్రభుత్వాన్ని నడపడానికి దమ్ము ఉండాలని అన్నారు. చేతకాని వాళ్లు నడిపితే పరిపాలన ఇలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు పాలన సాగించాలంటే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ధీమా వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జర్నలిస్ట్ రానా అయ్యూబ్..

(మొదటి పేజీ తరువాయి)

కాలమిస్టుగా పనిచేస్తున్న రాణా అయూబ్ తన మునుపటి పుస్తకం "గుజరాత్ ఫైల్స్: అనాటమీ ఆఫ్ ఎ కవర్-అప్"తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ఆమె ప్రస్తుతం రాస్తున్న కొత్త పుస్తకంలో దేశ రాష్ట్రాల పాలన, ప్రజల సమస్యలు, రాజకీయ నాయకుల దృక్పథాలను లోతుగా పరిశీలించాలనే ఉద్దేశ్యంతో ఈ భేటీ జరిపినట్లు తులుస్తోంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సోమవారం 28 జులై 2025

# ఈ నెల 28న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక.

**అర్జీలను "meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు.**
**అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 27:**
ఈ నెల 28న సోమవారం ఉదయం 9-30 గంటలకు నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు.అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఐ మహాసభను విజయవంతం చేయండి.

**నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 27:**




జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు ఈనెల 30, 31వ తేదీన డోన్ పట్టణంలో జరిగే సిపిఐ నంద్యా జిల్లా మహాసభను విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి ఏ .శివయ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ జిల్లా మహాసభలో నిరుద్యోగ సమస్య , రైతాంగానికి సంబంధించిన ప్రాజెక్టు మీద , వలసల నివారణ కోసం, అగ్రికల్చర్ యూనివర్సిటీ, స్థానిక యువతకు పరిశ్రమలో ఉద్యోగ కల్పన మీద, నాపరాయి పరిశ్రమ, టూరిజంట్ డెవలప్మెంట్ , రైతాంగ సమస్యలు అనేక అంశాల మీద చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేడు ఎస్సీ ఎస్టీ బీసీ అణగారిని వర్గాలకు సముచిత స్థానం లేదన్నారు. పేదలు ప్రభుత్వాలు మారినప్పటికీ పేదలగానే మిగులుతున్నారని, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి నేడు అమలు పరచడం లేదని విమర్శించారు. డోన్ పట్టణంలో జరిగే మహాసభలకు సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిపిఐ నాయకులు హాజరవుతున్న ఈ మహాసభకు నియోజవర్గం నుంచి కార్మికులు, కర్షకులు, విద్యార్థులు ,యువకులు మహిళలు సిపిఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవులు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి.

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షంషీర్ భాష.**



**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 27:**మాజీ రాష్ట్రపతి,భారతరత్న డాక్టర్. ఏపీజే అబ్దుల్ కలామ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ షంషీర్ భాష పేర్కొన్నారు. ఆదివారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో పుట్టి ఉన్నత శిఖరాలు అదిరోహించిన వ్యక్తి అబ్దుల్ కలామ్ అని అన్నారు. భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు.అంతరిక్షా ప్రయోగాలు , అణుబాంబు టెక్నాలజీలో దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో హైకోర్టు జడ్జి పూజలు.

**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 27:**



మహానంది పుణ్యక్షేత్రంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి వి. గోపాల కృష్ణ రావు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు రవిశంకర అవధాని వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట నంద్యాల జిల్లా ప్రిన్సిపల్ సివిల్ జడ్జి తంగమణి, మహానంది తహసిల్దార్ రమాదేవి, ఆర్ఐ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి.

**జిపిఎస్ జాతీయ అధ్యక్షుడు, మాజీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్.**

**గిరిజన హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. -ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేరిస్తే ఒప్పుకోము.**

**గిరిజన ప్రజల్లోకి గిరిజన ప్రజా చైతన్య యాత్ర నేటి నుండి శ్రీకారం. - వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన గిరిజన సంఘ నేతలు,మేధావులు.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 27:**
రాష్ట్రంలోని మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి, గిరిజన హక్కుల పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని స్థానిక ఓ ప్రైవేట్ సూరజ్ హోటల్ నందు గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి ఆధ్వర్యంలో వివిధ గిరిజన సంఘాల ముఖ్య నాయకులతో, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న నేటికీ రాష్ట్రంలోని లక్షలాదిమంది గిరిజనులకు కనీసం కూడు గూడు నీడ లేక పరితపిస్తున్నారని, ఇప్పటికీ రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేక దుర్భరమైన జీవితాలు జీవిస్తున్నారని అన్నారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పొలాలకు దూరం అవుతున్నారని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా గిరిజన జాతీ అభివృద్ధికి ప్రతి ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయలు నిధులను దారి మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలలో గిరిజనుల తరఫున ప్రాతినిత్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. అందుకొరకై మన హక్కుల సంరక్షణ కొరకై సంకటితంగా మనమంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉద్యమించాలన్నారు. రాష్ట్రంలోని గిరిజనులకు రాజకీయంగా మన్యం ప్రాంతాలకు పరిమితం చేయటం వలన మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా జరగవలసిన అన్యాయం భారీగా జరిగిపోయిందన్నారు. ఇకనైనా మేలుకొని మన హక్కులను కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను తీసుకోరాటం చాలా బాధాకరంగా ఉందన్నారు. అభివృద్ధికి నోచక ఇప్పటికీ దిక్కులేని స్థితిలో గిరిజన ప్రజానీకం జీవిస్తున్నారనే విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రహించాలన్నారు. జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ...1962 నుండి 67 వరకు చట్టసభలకు నిర్వహించిన ఎన్నికల్లో జిల్లాలను ఒక యూనిట్గా తీసుకొని రిజర్వేషన్ అందించడం వలన మైదాన ప్రాంతాల్లో అప్పటి ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉండేది. మైదాన ప్రాంతాల్లో కదిరి, కావలి, మాచర్ల, జగ్గయ్యపేట నాలుగు అసెంబ్లీ స్థానాలకు రిజర్వేషన్ కల్పించి చట్టసభలో ప్రాతినిథ్యం వహించారు కానీ 1967లో ప్రభుత్వ పాలన విధానాల్లో జరిగిన మార్పుల వలన జిల్లా యూనిట్ తీసుకోకుండా రాష్ట్ర యూనిట్ గా తీసుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతాలకే మాత్రమే గిరిజన రిజర్వేషన్ నియోజకవర్గం పరిమితమయ్యాయి. అలా చేయడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 2026 సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో శాసనసభ స్థానాలు 175 నుంచి 225 పెంపునకు కొత్తగా ఏర్పాటు కానున్న ఆ నియోజకవర్గాలలో రాష్ట్ర జనాభాలో సగ భాగంగా ఉన్న మైదాన ప్రాంత గిరిజనులకు సామాజికంగా, ఆర్థిక, రాజకీయ ఉద్యోగ రంగాలలో ప్రాతినిత్యం లభించేలా మనమందరం పోరాడవలసిన సమయం ఆసన్నమైందన్నారు. జాతి భవిష్యత్తు కోసం, అభ్యున్నతి కోసం, జాతీ వెలుగు కోసం, ఉద్యమ బాట మొదలుపెట్టి ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రతి గిరిజన ప్రాంతాల్లో చేరేలా పోరాడాలన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలిపి ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ రాగుల రాముడు, జాతీయ ఉపాధ్యక్షుడు సాయి నాయక్, జాతీయ గౌరవాధ్యక్షుడు విష్ణు నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం బాల నాయక్, జిపిఎస్ యువజన అధ్యక్షుడు హనుమంతు నాయక్, రాయలసీమ జిల్లాల ఇన్చార్జి కదిరి ప్రసాద్ నాయక్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు మంజు నాయక్, ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుంకన్న, తిరుపతి అధ్యక్షులు తేజ నాయక్, వైస్ ప్రెసిడెంట్ రాం బాలాజీ నాయక్, నాగ స్వామి నాయక్, వైస్ ఎంపీపీ శంకర్ నాయక్ సర్పంచ్ శివనాయక్, ఎంపిటిసి వెంకటేష్ నాయక్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు సుధాకర్ నాయక్, ఉపాధ్యక్షులు సాము నాయక్, సలాదారుడు నగేష్ నాయక్, రమేష్ నాయక్, లక్ష్మీ బాయి, నందమూరి నగర్ బాల నాయక్, జనార్దన్ నాయక్, శివుడు నాయక్, రామకోటి నాయక్, బాలు నాయక్, దుర్గా నాయక్, కటారి కృష్ణ నాయక్, లలిత్ నాయక్, సురేష్ నాయక్, పుల్లన్న నాయక్, వివిధ సంఘాల నేతలు హాజరయ్యారు.

# ప్రతి జర్నలిస్టుకు అండగా ఉంటాం.!

**-ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కాకమాను వెంకట వేణు.**









**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 27:**
జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల పట్ల ప్రతి జర్నలిస్టుకు అండగా ఉంటామని, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కాకమాను వెంకట వేణు అన్నారు, గౌరవ అధ్యక్షులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందవరం శ్రీనివాసులు, సీఎం నాగేంద్ర నేతృత్వంలో ఏపీజేయు జిల్లా మహాసభ నిర్వహించారు. ఆదివారం నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ నిశాంత్ భవన్ లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కాకమాను వెంకట వేణు మాట్లాడుతూ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఏ యూనియన్ అయినా సరే తమ స్వలాభం కోసం పనిచేయకుండా జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడాలని, కొన్ని పెద్ద సంఘాలు అని చెప్పుకుంటున్న యూనియన్లు వాళ్ళ స్వలాభమే చూసుకుంటున్నారన్నారు. నంద్యాలలో ప్రెస్ క్లబ్ కోసం విజ్ఞప్తులు చేశామని, ప్రెస్ క్లబ్ కోసం తమ యూనియన్ ద్వారా అన్ని రకాలుగా విజ్ఞప్తులు చేసి సాధించుకుంటామని తెలిపారు. జర్నలిస్టులు నేడు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, భీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వాలు చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం నంద్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

నంద్యాల జిల్లా నూతన కార్యవర్గం
గౌరవాధ్యక్షులుగా నరసింహమూర్తి, నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులుగా నందవరం శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సీఎం నాగేంద్ర, కోశాధికారిగా అబ్దుల్ మజీద్, జిల్లా ఉపాధ్యక్షులుగా మరియాదాస్, చిత్రబోయిన రామన్న, మిద్దె చార్లెస్, కార్యదర్శులుగా టి శివ శంకర్, ప్రేమ్ కుమార్, ప్రసాద్, రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి గా షేక్ మౌలాలి, హాజీ సలాం, అబ్దుల్ హమీద్, తిమ్మప్ప, ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా అబ్దుల్ కరీం, సభ్యులుగా బాల మద్దిలేటి, జాకోబ్, మహేష్, సి శ్రీనివాసులు, ఎం శ్రీనివాసులు, బోధనం శ్రీనివాసులు, ఏ సి హెచ్ వెంకటేశ్వర్లు గా కమిటీని ప్రకటించారు.

### జర్నలిస్టుల సమావేశానికి రావడం ఎంతో సంతోషంగా ఉంది: కత్తి శ్రావణి రెడ్డి.

జర్నలిస్టులో సమావేశానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆళ్లగడ్డ టిడిపి నాయకురాలు కత్తి శ్రావణి రెడ్డి అన్నారు, జర్నలిస్టులో ఎంతో ఆప్యాయతగా నన్ను గౌరవించి ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు నేను చాలా గర్వపడుతున్నానని అన్నారు, జర్నలిస్టులు అంటే సమాజంలో నాలుగో స్తంభంగా పిలుస్తారని, కాబట్టి ఏ జర్నలిస్టుకైనా ఎటువంటి ఆపద వచ్చిన మా దృష్టికి తెస్తే ఖచ్చితంగా వారికి మా సహాయ సహకారాలు ఉంటుందని ఈ సందర్భంగా కత్తి శ్రావణి తెలిపారు.

### ఏపీజేయు జిల్లా మహాసభ విజయవంతం.

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ జిల్లా మహాసభ విజయవంతమైంది, ఆదివారం రెవిన్యూ నిశాంత్ భవన్ లో జరిగిన జిల్లా మహాసభకు నంద్యాల జిల్లా నుండి జర్నలిస్టుల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ మాసభకు సీనియర్ పాత్రికేయులకు, యువ పాత్రికేయులకు మహాసభ కు వచ్చిన పాత్రికేయ మిత్రులందరికీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి శాలువా, ఏపీజేయు షీల్డ్, పూల బొకేతో ప్రతి ఒక్కరిని ఘనంగా సన్మానించి సభను విజయవంతం చేశారు.

### ప్రతి ఒక్క పాత్రికేయుని జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పనిచేస్తాం.

**ఏపీజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు: నందవరం శ్రీనివాసులు, సీఎం నాగేంద్ర**

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పనిచేస్తాంమని, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని.. వారి భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తామని ఏపీజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు: నందవరం శ్రీనివాసులు, సీఎం నాగేంద్ర అన్నారు. ఆదివారం నంద్యాలలో నరసింహమూర్తి అధ్యక్షతన జిల్లా మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో జర్నలిస్టుల వైద్యం, పిల్లల విద్య, ఇతర సమస్యలపై ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యల సాధనం కోసం కేబినెట్లో జీఓ తీసుకొచ్చే విధంగా యూనియన్ పని చేస్తుందన్నారు. జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న ఏకైక యూనియన్ ఏపీజేయు అన్నారు.

# నంద్యాలలో విజయవంతమైన ప్రాంతీయ వైద్య వైజ్ఞానిక సదస్సు..!

## ప్రారంభించిన ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్.

**వైద్యార్హతలు లేని వారు వైద్యం చేస్తే కఠిన చర్యలు: ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు.**

**సామాజిక సేవలలో ఐఎంఏ ముందు ఉంటుంది: డాక్టర్ నందకిషోర్ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు.**

**ఆధునిక వైద్య పరిణామాలపై వైద్యులకు అవగాహన కోసమే వైద్య సదస్సుల నిర్వహణ: డాక్టర్ రవి కృష్ణ, సదస్సు నిర్వాహక చైర్మన్.**



వైద్య వైజ్ఞానిక సదస్సు ప్రారంభిస్తున్న ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం వైస్ చాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్




ప్రాంతీయ వైద్య వైజ్ఞానిక సదస్సులో ప్రసంగిస్తున్న ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్



సదస్సులో ప్రసంగిస్తున్న ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 27:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ నిర్వహణలో ఆదివారం స్థానిక సౌజన్య కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ఒకరోజు ప్రాంతీయ వైద్య వైజ్ఞానిక సదస్సు విజయవంతమైంది.
ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ జి.నందకిషోర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు విశిష్ట అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రతి వలన చేసి సదస్సు ప్రారంభించారు. తొలుత భారత వైద్య పితామహుడు డాక్టర్ బి. సి. రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్యులు వైద్య రంగంలో వస్తున్న నూతన పరిణామాలపై నిత్యం అవగాహన పెంచుకోవడం ఉండటం చాలా అవసరమని, తద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించడానికి ఇది దోహదం చేస్తున్నారని అన్నారు. వైద్య సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు.
ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావు మాట్లాడుతూ ప్రతి వైద్యుడు 5 సంవత్సరాలకు ఒకసారి మెడికల్ రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవలసిన అవసరం ఉంటుందని, దీనికోసం వైద్య సదస్సులకు హాజరైనట్టుగా సంవత్సరానికి ఆరు పాయింట్ల చొప్పున ఐదు సంవత్సరాలకు 30 పాయింట్లు తప్పనిసరిగా ఉండాలని అందుకే, ఈ నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలకి వైద్యులు హాజరు కావడం తప్పనిసరి అని అన్నారు. ఎటువంటి వైద్య అర్హతలు లేని వారు, ప్రాథమిక చికిత్సకు అనుమతి ఉన్నవారు తమ పరిధి దాటి వైద్యం చేసి రోగులకు నష్టం కలిగిస్తే కౌన్సిల్ కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. వైద్యులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం కోసం, రెన్యువల్ చేసుకోవడానికి విజయవాడ కౌన్సిల్ ఆఫీస్ కి రావాల్సిన అవసరం లేకుండా జిల్లాలలోనే తమ సిబ్బందిని తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ చేయిస్తున్నామని , ఇది తాను మూడు మాసాల క్రితం చైర్మన్ పదవి చేపట్టిన తర్వాత తీసుకున్న వినూత్న నిర్ణయం అని అన్నారు.
రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని 100 ఐఎంఏ శాఖల ద్వారా సామాజిక సేవలను చేపట్టడం జరిగిందని ,ప్రజల ఆరోగ్య పరిరక్షణలో తమ వంతు పాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు.
సదస్సు నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో గతంలో ప్రాంతీయ, రాష్ట్రస్థాయి వైద్య సదస్సులు నిర్వహించామని ఇప్పుడు తిరిగి ఈ ప్రాంతీయ వైద్య సదస్సును నిర్వహించడం ద్వారా ఈ ప్రాంతంలోని వైద్యులకు ఆధునిక వైద్య పరిణామాలపై అవగాహన పెంచడానికి దోహదం చేస్తుందన్నారు.
ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్, జాతీయ సి.జి.పి. డీన్ డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, ఐఎంఏ వైద్య కుటుంబ సంక్షేమ పథకం చైర్మన్ డాక్టర్ కిషోర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకురాలు డాక్టర్ శ్రీదేవి, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ హేమలత, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, అధిక సంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వైద్య ప్రతినిధులు పాల్గొన్నారు.

### సదస్సులో వివిధ అంశాలపై ప్రసంగించిన వైద్య నిపుణులు.

ఒమేగా క్యాన్సర్ ఆసుపత్రి క్యాన్సర్ నిపుణులు డాక్టర్ రవీంద్ర, అపోలో ఆసుపత్రి న్యూరో ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ డాక్టర్ సురేష్, హైదరాబాద్ యశోద ఆసుపత్రి హెమటాలజీ నిపుణులు డాక్టర్ అశోక్, అపోలో ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ ధనుంజయ రావు,శాంతిరాం వైద్య కళాశాల మైక్రో బయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి,కర్నూలు విశ్వభారతి వైద్య కళాశాల సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ బి.జి.రాహుల్, నంద్యాల ఉదయానంద ఆసుపత్రి గుండె వైద్య నిపుణులు డాక్టర్ రామేశ్వర్ రెడ్డి, నంద్యాల మధుమణి చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్, శాంతిరాం వైద్య కళాశాల ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, డాక్టర్ సహదేవుడు సదస్సులో వివిధ అంశాలపై ప్రసంగించారు.



నంద్యాలలో జరిగిన ప్రాంతీయ వైద్య వైజ్ఞానిక సదస్సులో డాక్టర్ రవి కృష్ణ ను సత్కరిస్తున్న ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు , ఐఎంఏ రాష్ట్ర నాయకులు



ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు %అబ% సత్కరిస్తున్న ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ చంద్రశేఖర్ , అయ్యన్నీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్ తదితరులు

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు.

**ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి.**





**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 27:**
అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మహానంది ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో కార్డెన్సర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అనుమానితుల ఇళ్లు, షాపులలో సోదాలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని ఐదు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు.
నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసా.

**మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 27:** పేద రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసా ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి రూ.1,04,508 లక్షల చెక్కునునందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి నగర్ కు చెందిన తక్షిత అనే బాలిక కు వైద్యం కోసం చిన్నారి తండ్రి అమలదిన్నె ప్రవీణ్ కు బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విన్నపం మేరకు ఆమె సిఫారసు చేసిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధితులను ఆదుకునేందుకు పేద రోగులకు భరోసా కల్పించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేయడం అభినందనీయం అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను అందజేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 27:**



పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నడిగడ్డకు చెందిన షేక్ యూసుఫ్ భాష మరణించడంతో వారి భార్య షేక్ రేష్మ కు 1,74,958 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్ మరియు అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బులు లేకపోవడం, ,వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి షేక్ రేష్మ కు 1,74,958 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

# నెరవాటి బ్యాట్మెంటన్ స్టేడియంలో ఘనంగా షటిల్ టోర్నమెంట్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 27:**
నంద్యాల పట్టణంలోని నెరవాటి బ్యాట్మెంటన్ స్టేడియంలో ఆదివారం డాక్టర్ నెరవాటి పెద్ద స్వామి నాలుగో వర్ధంతి సందర్భంగా డాక్టర్ లక్ష్మయ్య,డాక్టర్ వినోద్ కుమార్, శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో బ్యాడ్మింటన్ స్టేడియం నిర్మించడం జరిగిందని క్రీడాకారులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. డాక్టర్ అలీ భాష, దేవ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణం లో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడకు మంచి ఆదరణ ఉందని అన్నారు. డాక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ షటిల్ క్రీడలతో మానసిక ఉల్లాసము ఆరోగ్యము లభిస్తుందన్నారు. శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ నెరవాటి బ్యాడ్మింటన్ అకాడమీ నందు 30 ప్లస్, 40 ప్లస్, 50 ప్లస్ డబుల్ మరియు ట్రిపుల్స్ టోర్నమెంట్ నిర్వహించామన్నారు. టోర్నమెంట్ లో విజయం సాధించిన 30 ప్లస్ లో మొదటి స్థానం శ్రీనివాస్ రెడ్డి హేమంత్, 2 స్థానం శ్రీనివాస్ గుప్త , షఫీ ,40 ప్లస్ లో మొదటి స్థానం మధు, పుల్లయ్య ,రెండో స్థానంలో శ్రీనివాస్ గుప్త , సత్య 50 ప్లస్ లో సుదర్శన్ రెడ్డి ప్రతాపరెడ్డి రెండో స్థానంలో మధుసూదన్ రెడ్డి, రాజు లు కైవసం చేసుకున్నారు. ట్రిబుల్ షటిల్ టోర్నమెంటులో మొదటి స్థానం వెంకటరామిరెడ్డి లక్ష్మీకాంతరెడ్డి రాజు, రెండో స్థానం హరి రవి సంజీవరెడ్డి మూడోస్థానం ఫిరోజ్ సత్య మహేష్ యాదవ్ కైవసం చేసుకున్నారు. అనంతరం డాక్టర్ లక్ష్మయ్య, డాక్టర్ వినోద్ కుమార్ శ్రీనివాస్ గుప్త గార్లు విజేతలకు బహుమతులు అందజేశారు.

# గృహ వినియోగదారులపై విద్యుత్తు భారాలను మోపే స్మార్ట్ మీటర్ల ను తిప్పికొట్టండి.




**ఆంధ్రప్రగతి నంద్యాల జూలై 27:** గృహ వినియోగదారులపై అడ్డదిడ్డంగా పాలకవర్గాలు విద్యుత్ భారాలను మోపుతున్నాయని,వాటిని తిప్పి కొట్టేందుకు ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు వై.ఎల్లయ్య పిలుపునిచ్చారు.గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులు పి.రామాంజనేయులు అధ్యక్షతన పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్,పట్టణ,మండల కార్యవర్గ సభ్యులు టి,శివరాం,బి.నాగమద్దయ్య,ఎ.వి.భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజల మెడలకు ఉరితాల్లు బిగించే ప్రయత్నం చేస్తోందన్నారు. వ్యాపార సముదాయాలకు ఇప్పటికే స్మార్ట్ మీటర్లను బిగించడం పూర్తి చేసిన ప్రభుత్వం,200 యూనిట్లు పైబడి విద్యుత్ బిల్లు వచ్చే గృహ వినియోగదారులకు ఈ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు కుట్ర పన్నుతోందన్నారు. అధికారంలోకి రాకముందు లోకేష్ తన యువగలం పాదయాత్ర సందర్భంగా ప్రజలపై విద్యుత్ భారాలను మోపే స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి అని పిలుపునిచ్చి,వారే నేడు అధికారంలోకి వచ్చాక స్మార్ట్ మీటర్లు బిగించడం కార్పొరేట్ల లాభాల కోసమేనని పాలకవర్గాలు ఉన్నది కార్పోరేట్ల సేవలో తరించడానికేనని స్పష్టంగా కనబడుతోందన్నారు. అదేకాక నెల్లూరు లో జగన్ బినామీ కోసం 8 వేల ఎకరాలు కేటాయించారని ఆందోళన చేసిన టిడిపి నేడు అధికారంలోకి వచ్చాక ఆ 8వేల ఎకరాలనే కేటాయిస్తూ ఏకంగా నోటిఫికేషన్ విడుదల చేయడం ప్రజల చెవుల్లో పూలు పెట్టి, పెట్టుబడిదారుల చేతుల్లో భూములు పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి ప్రతి కార్యకర్త పోరాటాలను నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల,పట్టణ నాయకులు శివ రంగస్వామి,మధు నాయుడు,శ్రీను,లోకనాథ్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# అపుస్మ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 10వ వర్ధంతి వేడుకలు.




**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూలై 27:** దేశవ్యాప్తంగా నేడు జూలై 27వ తేదీ భారత దేశ 11వ రాష్ట్రపతి మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 10వ వర్ధంతిని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఆళ్లగడ్డ టౌన్ సిఐ ఎం యుగంధర్ ఆళ్లగడ్డ ప్రముఖ వైద్యులు డాక్టర్ సి రామగోపాల్ రెడ్డి ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల కే పి జి హై స్కూల్ విద్యార్థులు హెచ్ఎం రఫీ ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల అర్పించి ఏపీజే అబ్దుల్ కలాం అమర్ రహే భారత్ మాతాకీ జై భారత్ వందేమాతరం అంటూ నినాదాలతో వారికి ఘనమైన నివాళి అర్పించి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా సిఐ ఎం యుగంధర్ మాట్లాడుతూ నిస్వార్థంగా తన జీవితం దేశానికి అంకితం చేసిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలాం భారతీయుల గుండెలలో చిరస్మరణీయుడిగా నేటి మహాత్ముడుగా నిలిచిపోతారు. అన్నారు ఏపీజే అబ్దుల్ కలాం రక్షణ రంగంలో మరియు అంతరిక్ష రంగంలో చేసిన కృషి భారతదేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయికి చాటిచెప్పిన గొప్ప శాస్త్రవేత్త అని కొనియాడారు విద్యార్థులకు యువతకు ప్రేరణ కలిగించే సందేశాలను ఇచ్చిన దార్శనికుడు అన్నారు. డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రజల రాష్ట్రపతిగా దేశానికి చేసిన సేవలు మహోన్నతమైనవి ఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్ర మార్గదర్శకం అన్నారు అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు అమీర్ భాష మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం గారు శాస్త్ర సాంకేతిక రాజకీయ రంగంలో తనదైన చెరగని ముద్రవేశారు నీతి నిజాయితీకి దేశభక్తికి నిలువెత్తు రూపం ఏపీజే అబ్దుల్ కలాం గారు 2015 వ సంవత్సరం జూలై 27 తేదీన షిల్లాంగ్ లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ మేనేజ్మెంట్ లో విద్యార్థులకు సందేశాన్నిస్తూ గుండెపోటుతో మరణించారు.

# శ్యామల చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 27:** నంద్యాల శ్యామల మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఉయ్యాలవాడ మండలం, హరివరం గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో డాక్టర్ సంజీవ జనరల్ సర్జన్,డాక్టర్ శ్యామల గైనకాలజీ,డాక్టర్ సాయికృష్ణ ఆర్థోపెడిక్స్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి మంచి స్పందన లభించింది. హరివరం చుట్టుపక్కల గ్రామాలనుండి దాదాపు 1000 మంది ఈ శిబిరంలో వైద్య సేవలను వినియోగించుకోవడం జరిగినది.గర్భిణీ మహిళలల పై ప్రత్యేక శ్రద్ధఈ శిబిరంలో భాగంగా గర్భిణీ మహిళలకు ప్రత్యేక శ్రద్ధ చూపబడింది.ఈ వైద్య శిబిరం లో భాగంగా సుమారుగా 500 పేషెంట్స్ లకు ఉచితంగా షుగర్, హెచ్‌బీ రక్త పరీక్షలు చేయబడ్డాయి. గర్భిణీ మహిళల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం, ప్రెగ్నెన్సీ సమయంలో రక్తహీనత వల్ల వచ్చే సమస్యలు ముందుగానే తెలియజేసి అలాగే ప్రెగ్నెంట్ పేషెంట్స్ లకు అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ క్యాంపు ద్వారా వచ్చిన పేషెంట్స్ కి డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తామని శ్యామల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాకర్ల నరేష్ చెన్నుడు, సత్యరాజ్,ఆదినారాయణ, యోబు, గ్రామీణ వైద్యులు, శ్రీను, బ్రహ్మయ్య, బాషా, ఎంపీటీసీ మాబు బాషా, నారాయణరెడ్డి, రాఘవేంద్ర,మరియు శ్యామల హాస్పిటల్ స్టాఫ్ సుమదుగా 20మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల నరేష్ చెన్నుడు,మరియు సత్య రాజ్ మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరం నిర్వహించిన డాక్టర్స్ కి శ్యామల మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, యాజమాన్యం కి మరియు వారి స్టాఫ్ కి ప్రత్యేకంగా గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరునికి ప్రత్యేక పూజలు..!

**ఆంధ్ర ప్రగతి పాణ్యం జులై 27.**

పాణ్యం మండలంలోని ఎస్. కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల వీరయ్య శర్మ, నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో పంచామృత అభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నాగుల చవితి, నాగుల పంచమిని పురస్కరించుకొని మాట్లాడుతూ సుబ్రహ్మణ్య స్వామిని ఆరాధించే భక్తులు ఈ రెండు రోజులు నాగుల పుట్టలో పాలు పోస్తారు. అలాగే సుబ్రహ్మణ్య స్వామి వారి దేవాలయంలో అభిషేకాలు సైతం నిర్వహిస్తారు. నాగులకు అంటే పాములకు పురాణాల్లో ప్రత్యేకమైన స్థానం ఉంది. ఇక నాగుల చవితి పండగకు సంబంధించి ముఖ్యంగా నాగ దేవతను పూజించడం ద్వారా సర్ప దోషం తొలుగుతుందని భక్తులంతా బలంగా నమ్ముతారు. శుక్ల పక్షం చవితి తిథి రోజు నాగ దేవతను ఆరాధించడం వల్ల సర్ప దోష నివారణ కలుగుతుందని, అలాగే సర్ప దోషంతో పాటు ఇతర వ్యాధులకు సంబంధించిన దోషాలు సైతం



తొలుగుతాయని భక్తులు భావిస్తారు. సంతానం లేని వారు ఈ రోజు సర్ప దేవతలను పూజించాలి. తద్వారా సంతాన భాగ్యం కలుగుతుంది. దీంతో కుటుంబంలో సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయి. పల్లె ప్రాంతాల్లో రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు నాగ దేవతలను భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తారు. పంటలు సమృద్ధిగా పండాలని అలాగే వ్యవసాయ భూమి సారవంతం కావాలని వారు సుబ్రహ్మణ్య స్వామి వారిని ప్రార్థిస్తారు. దీంతో పంటలు అధిక దిగుబడికి, పశు పక్ష్యాదులకు నాగదేవత రక్షణ చేకూరుస్తుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. ఈ రోజు సుబ్రహ్మణ్యుడిని ఆరాధించడం ద్వారా జీవితంలో సుఖ శాంతులు కలుగుతాయి.

నాగుల చవితి రోజు.. భక్తులు ఏం చేయాలి..

వివిధ ప్రాంతాల్లో పుట్టలుంటాయి. అలాగే పలు దేవాలయాల్లో నాగ ప్రతిమలు ఉంటాయి. పుట్టల్లో పాలు పోయ్యాలి. ఇక దేవాలయాల్లోని ప్రతిమల ముందు ఆవు పాలు ఉంచాలి. తులసి దళాలు, పువ్వులను స్వామి వారికి సమర్పించాలి. అలాగే పంచామృతం నైవేద్యంగా



అందించాలి. స్వామి వారికి పాలు సమర్పించడం వల్ల సర్ప దోషాలు తొలగి పోతాయని భక్తులు నమ్ముతారు. అలాగే స్వామి వారికి నువ్వులతో చేసిన చిమ్మిలి ఉండతోపాటు బెల్లం, పెసరపప్పు, చలివిడి నైవేద్యంగా సమర్పించాలి. అదే విధంగా నాగుల చవితి, నాగ పంచమి రోజు సుబ్రహ్మణ్యాష్టం 8 సార్లు చదవాలి. అదే విధంగా సుబ్రహ్మణ్య భుజంగ స్తోత్రం సైతం ఈ రోజు పారాయణం చేయడం వల్ల భక్తులు మంచి ఫలితాలను అందుకుంటారని శాస్త్ర పండితులు వెల్లడిస్తున్నారు.

# జిల్లా పోలీస్ స్టేషన్ ల పరిధిలలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహణ.

## 55 మోటార్ సైకిళ్లు,54 క్వార్టర్ బాటిళ్లు,04 బీరు బాటిళ్లు,30 లీటర్ల నాటు సారాయి స్వాధీనం.

## నేర నియంత్రణ శాంతి భద్రతల పరిరక్షణ కొరకే కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 27:**

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు శాంతిభద్రతల పరిరక్షణ నేరం నియంత్రణలో భాగంగా నేటి తెల్లవారుజామున మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలోని మసీదుపురం, అవుకు పోలీస్ స్టేషన్ పరిధిలోని పిక్కిలిపల్లె తండ, ఆత్మకూరు టౌన్ పరిధిలోని కృష్ణాపురం, ఆత్మకూరు రూరల్ సర్కిల్ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామం, నందికొట్కూరు టౌన్ పరిధిలోని మల్యాల గ్రామం, నందికొట్కూరు రూరల్ సర్కిల్ మిడుతూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని వీపనగండ్ల మొదలగు ఆరు పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఆయా సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

**కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు.**

1.మహానంది సబ్ ఇన్స్పెక్టర్ మసీదుపురం గ్రామం నందు సరైన ధ్రువపత్రాలు లేని 05 మోటర్ వాహనాలు స్వాధీనం. 2.అవుకు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పిక్కిలపల్లి తండా గ్రామం నందు సరైన ధ్రువపత్రాలు లేని 08 మోటార్ సైకిల్లు ,30 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

3.ఆత్మకూర్ టౌన్ సిఐఎస్ఐ మరియు సిబ్బంది ఆత్మకూర్ టౌన్ %ఎ% కృష్ణాపురం నందు సరైన రికార్డులు లేని 12 బైక్‌లు మరియు 04 బీర్లు మరియు 04 (180 ఏం ఎల్) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేయబడుతోంది. 4.ఆత్మకూర్ రూరల్ సి ఐ మరియు ఎస్సై కొత్తపల్లి మరియు సిబ్బంది గువ్వలకుంట్ల గ్రామం, కొత్తపల్లి మండలం లో సరైన రికార్డులు లేని 13 బైక్‌లను



మరియు 15 (180 %ఎత్రీ%) బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేయబడుతోంది.

5.నందికొట్కూరు పోలీస్ స్టేషన్ సీఐ, మరియు ఎస్సై, సిబ్బంది మల్యాల గ్రామం, నందికొట్కూరు మండలంలో నుండి సరైన రికార్డులు లేని 10 మోటార్ సైకిళ్ళు మరియు 12 (180 మి.లీ) బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేస్తున్నారు.

6.నందికొట్కూరు రూరల్ సి ఐ, మరియు ఎస్సై మిద్తూరు వీపనగండ్ల గ్రామం మిద్తూరు మండలంలో సరైన రికార్డులు లేని 07 బైక్ లు మరియు గద్దల నవీన్ వద్ద నుండి 21 (180 మి.లీ) బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేస్తున్నారు.

ఈ 06 ప్రదేశాలలో సరైన డాక్యుమెంటేషన్ లేని 55 మోటార్ సైకిళ్ళు

54 (180 మి.లీ) మరియు 04 బీరు బాటిళ్ళు, 30 లీటర్ల నాటుసారయి స్వాధీనం చేసుకున్నారు. కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

ఈ సందర్భంగా రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరిక

రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్



నిర్వహించారు.అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు."నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయి. ప్రజలు పోలీసులకు సహకరించాలి. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆత్మకూరు డిఎస్పి రామంజినాయక్ తెలిపారు.

# డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలాం గారి సేవలు చిరస్మరణీయం.

## సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 27:** జూలై 27 మన భారత దేశపు ప్రముఖ క్షిపణిశాస్త్రవేత్త మరియు 11వ భారత రాష్ట్రపతిడాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణం నందు సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో మన భారత దేశపు ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త మరియు 11వ భారత రాష్ట్రపతి డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళులర్పించారు వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూలిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారులిడాక్టర్ శ్రీ అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ అక్టోబర్ 15, 1931 జన్మించారు. ఈయన మన భారతదేశపు ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త మరియు 11వ భారత రాష్ట్రపతి. తమిళనాడు రాష్ట్రంలోని ధనుష్కోడిలో ఒక మధ్యతరగతి ముస్లిం కుటుంబంలో పుట్టిన ఆయన 1958లో మద్రాస్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఏరోనాటికల్ ఇంజనీరింగులో పట్టా పుచ్చుకున్నారు. పట్టభద్రుడైన తర్వాత ఆయన భారత దేశపు రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ డి.ఆర్.డి.ఒ.లో ఒక విఫలమైన హొవర్ క్రాఫ్ట్



ప్రాజెక్టు మీద పనిచేయడానికి చేరారు. 1962లో ఆయన (భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ) ఇస్రోకు మారారు. అక్కడ ఆయన ఇతర శాస్త్రవేత్తలతో కలసి అనేక కృత్రిమ ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించారు. రోహిణి ఉపగ్రహాన్ని జూలై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్ష్యలోకి వదిలిన భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం ని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన కృషి ఎంతో ఉంది. 1982 లో ఆయన డి ఆర్ డి ఓ కు డైరెక్టరుగా తిరిగి వచ్చి, గైడెడ్ మిస్సైల్ ల మీద దృష్టి కేంద్రీకరించారు. అగ్ని క్షిపణి మరియు పృథ్వి క్షిపణి మిస్సైళ్ళ అభివృద్ధి ప్రయోగాలకు ఆయనే సూత్రధారి. దీంతో ఆయనకు భారతదేశపు "మిస్సైల్ మ్యాన్" అని పేరు వచ్చింది. జూలై 1992లో ఆయన భారత దేశపు రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారు అయ్యారు. భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా ఆయనకు క్యాబినెట్ మంత్రి హోదా వచ్చింది. ఆయన కృషి ఫలితంగానే 1998లో పోఖ్రాన్-%××% అణుపరీక్షలు విజయవంతంగా జరిగాయి. ఈ అణు పరీక్షలు భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చాయి.భారతదేశపు మూడు అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మ భూషణ్ (1981 లో)బీ పద్మ విభూషణ్ (1990 లో)బీ మరియు భారత రత్న (1997 లో) లతో పాటు నలభై విశ్వవిద్యాలయాలనుంచి గౌరవ డాక్టరేట్లు, పొందిన వ్యక్తి డా.కలామ్. జూలై 18, 2002 న కలామ్ గారు భారత రాష్ట్రపతిగా ఎన్నికై, జూలై 25న పదవీ స్వీకారం చేశారు. కలామ్ శాకాహారి, మద్యపాన వ్యతిరేకి, బ్రహ్మచారి.కచ్చితమైన వ్యక్తిగత క్రమశిక్షణనుపాటిస్తారు.ఆయన భారత దేశపు యువతను వెన్ను తట్టి ప్రోత్సహించే ఉద్దేశంతో తన ఆత్మకథ వింగ్స్ ఆఫ్ ఫైర్ లాంటి పుస్తకాలు అనేకం వ్రాశారు.రాష్ట్రపతిగా కూడా సేవలందించిన మహనీయుడు ఏపిజే అబ్దుల్ కలాం జూలై 27, 2015 సోమవారం సాయంత్రం హఠాన్మరణానికి గురయ్యారు. ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడవాలని ,అలాగే పిల్లల్లో విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు లోని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించి దేశానికి మంచి శాస్త్రవేత్తలుగా అందించి మన సమాజాన్ని అభివృద్ధి బాట లో నడిపించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు ప్రత్యేక చర్యలు..

## చెడు నడత కలిగిన షీట్ హెూల్డర్స్ కు కౌన్సిలింగ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 27:**
జిల్లాలో నేరాల నివారణకు, చెడు నడత కలిగిన వ్యక్తుల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి, మరియు సమాజంలో శాంతి భద్రతలను మెరుగుపర్చడానికి నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ చర్యలలో భాగంగా,
జిల్లా లో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసించే రౌడీలు, డీసీలు, కేడి, మరియు సస్పెక్ట్ షీట్ హెూల్డర్స్‌ను గుర్తించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో వారికి సత్ప్రవర్తన మరియు చట్టపరమైన జీవన విధానాన్ని అవలంబించాలనే సందేశం అందజేశారు. భవిష్యత్తులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. మరలా మరలా నేరాలను పునరావృతం చేసే వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. చెడు నడత కలిగిన వారి యొక్క ప్రవర్తనలో మార్పు వచ్చేలా చేయడమే కాకుండా, భవిష్యత్తులో సమాజానికి మంచి సేవలను అందించాలని వారికి అవగాహన కల్పించారు. "ఇప్పటి వరకు నేర చరిత్ర గల వ్యక్తులు ఇకపై సమాజంలో మంచి పౌరులుగా మారాలని, న్యాయబద్ధమైన జీవన మార్గాన్ని అవలంబించాలని కోరారు. గతంలో చేసిన తప్పులను మరచి, భవిష్యత్తులో శాంతియుతంగా జీవించాలని సూచించారు. నిరంతరం పోలీసుల నిఘా కొనసాగించబడుతుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని." హెచ్చరించారు. జిల్లా పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి వ్యక్తికి తమ బాధ్యతలను వివరించి, నేర నిరోధానికి అవసరమైన చర్యలను వివరిస్తూ వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# రక్తదాతలే నిజమైన ప్రాణదాత హీరోలు.





**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 27:**
రక్తదాతలే నిజమైన ప్రాణదాతలని, ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ఏంతో విలువైన ప్రాణాలు కాపాడే రక్తదాతలు మహెూన్నతులని డోన్ టౌన్ సీఐ ఇంతియాజ్ బాషా అన్నారు. ఆదివారం నాడు స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన వారు స్ఫూర్తి సభ్యులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించి వారికి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ రక్తదాన శిబిరలో 40 మంది రక్తదానం చేయగా, సీసంగుంతల గ్రామానికి చెందిన దివ్యాంగ యువకుడు ధనుంజయ యాదవ్, విజ్ఞాన్ స్కూల్ టీచర్ మంజుల అనే మహిళ వీరిద్దరు రక్తదానం చేసి అందరికి స్ఫూర్తిగా నిలవగా సీఐ ఇంతియాజ్ ప్రత్యేకంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలోస్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, గోవింద రెడ్డి, భాస్కర్, మోహన్ గౌడ్, మోహన్ రెడ్డి, చింతలయ్య, సీసంగుంతల రంగ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ ఉరుకుంద వీరన్న స్వామి ప్రత్యేక బస్సులు వేయించండి.



**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 27:**
ఆదివారం రోజు డోన్ పట్టణంలోని ముక్తేశ్వర ఆలయంలో భక్తుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఆ సమావేశమునందు శ్రీ ఉరుకుంద వీరన్న స్వామి మరియు శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి భక్తులందరూ సమావేశమయ్యి రెండు దేవస్థానాలకు శ్రావణమాసంలో స్వామివారి దర్శనానికి పోవాలంటే డైరెక్ట్ గా బస్సులు లేనందువలన చాలా భయ ప్రయాసలు పడాల్సి వస్తుందని కావున డోన్ ఆర్టీసీ డిఎం శ్రావణ సోమవారాలు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని భక్తులందరూ విజ్ఞప్తి చేయడం జరిగినది వారి విజ్ఞప్తి మేరకు నంద్యాల జిల్లా ప్రభుత్వ విజిలెన్స్ కమిటీ మెంబర్ ఏఈ నాగరాజు ఆర్టీసీ డోన్ డిఎం కి రిక్వెస్ట్ లెటర్ పెడతామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఈ నాగరాజు మాట్లాడుతూ శ్రీ ఉరకుంద ఈరన్న స్వామి దర్శనమునకు దేశ నలుమూలల నుండి లక్షలాదిమంది భక్తులు వస్తారని దేశంలో అన్ని ప్రాంతాల నుండి స్వామివారి సన్నిధికి బస్సులు నడుపుతున్నారని అదేవిధంగా డోన్ నుండి కూడా డోన్ ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ ఒక బస్సుని ఉరవకొండ వీరన్న స్వామికి వేయాలని అదేవిధంగా పాణ్యం దగ్గర కొత్తూరు సుబ్బరాయుడు స్వామి సన్నిధికి కూడా రాష్ట్రవ్యాప్తంగా భక్తులు వస్తారని రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల నుండి ఆర్టీసీ బస్సులను వేశారని అదేవిధంగా డోన్ నుండి కూడా ప్రత్యేక బస్సు వేయాలని డోన్ నుండి వీరన్న స్వామికి కొత్తూరు సుబ్రహ్మణ్య స్వామికి వేలాది మంది భక్తులు ఉన్నారని ఆ భక్తులందరి అభ్యర్థన మేరకు డోన్ డిఎం సోమవారం రోజు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని డోన్ తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నామని వెంటనే భక్తుల అభ్యర్థన మేరకు స్వామివారి దగ్గరకు చేరడానికి ప్రత్యేక బస్సులు వేయిస్తారని ఈ సందర్భంగా ప్రార్థించుచున్నాము. ఈ కార్యక్రమంలో ముక్తేశ్వరాలయ ప్రధాన అర్చకులు శ్రీ మల్లికార్జున స్వామి సామాజిక సంఘసంస్కర్త గోపాలయ్య వినియోగదారుల సంఘం నాయకులు మల్లంపల్లి నాగేంద్ర వెంకట్రాం పల్లె నాగ శేషయ్య మరియు స్వామివారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

**సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన తెలుగు ప్రజలు.**
**సంప్రదాయ నృత్యాలతో సీఎంను స్వాగతించిన చిన్నారులు, మహిళలు.**



**ఆంధ్ర ప్రగతి సింగపూర్, జూలై 27:**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ చేరుకున్నారు. ఇవాళ్టి నుంచి ఐదు రోజుల పాటు సీఎం సింగపూర్ లో పర్యటించనున్నారు. సింగపూర్ కు చేరుకున్న సీఎంకు స్థానిక తెలుగు ప్రజలు, పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు, ఏపీఎన్ఆర్టీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి తాను బసచేసే హెూటల్ కు చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రుల బృందానికి స్థానిక తెలుగు కుటుంబాలకు చెందిన వారు స్వాగతం పలికారు. సీఎంకు స్వాగతం పలికేందుకు సంప్రదాయ వస్త్రధారణలో తెలుగు కుటుంబాలకు చెందిన మహిళలు తరలి వచ్చారు.. హారతులు పట్టారు. చిన్నారులు కూచిపూడి నృత్యాలతో స్వాగతించారు. సీఎం పర్యటన నేపథ్యంలో ఆయన బస చేస్తున్న హెూటల్ ప్రాంగణంలో తెలుగు కుటుంబాల సందడి నెలకొంది. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 29 కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇవాళ మధ్యాహ్నం తెలుగు డయాస్పోరా సమావేశానికి ముఖ్యమంత్రి, మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ, టీజీ భరత్ లు హాజరు కానున్నారు.

# సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ భాగోతంపై డీసీపీ రష్మి పెరుమాళ్ ప్రెస్ మీట్...

**ఓ మహిళకు సంతానం విషయంలో బట్టబయలైన ఆసుపత్రి భాగోతం**
**సికింద్రాబాద్ సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ డాక్టర్ నమ్రత అరెస్ట్**
**2021లోనే ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ముగిసిందన్న డీసీపీ**
**అయినప్పటికీ అక్రమంగా నిర్వహిస్తున్నారని వెల్లడి**



సికింద్రాబాదు **జూలై 27 ఆంధ్ర ప్రగతి:**
సికింద్రాబాదులోని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో సంతానం కలగని దంపతులను మోసం చేసిన ఘటన కలకలం రేపుతోంది. ఈ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత సరోగసీ పేరుతో దంపతులను బురిడీ కొట్టించినట్లు డీసీపీ రష్మీ పెరుమాళ్ తెలిపారు. ఈ ఆసుపత్రికి సరైన అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్వహిస్తున్నట్లు ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె వెల్లడించారు. 2021లోనే ఆసుపత్రి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల గడువు ముగిసినట్లు ఆమె తెలిపారు. అయితే, ఆసుపత్రిని మూసివేస్తున్నట్లు కోర్టుకు చెప్పి, అక్రమంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంపై కూడా నమోదై, విచారణ జరుగుతోందని డీసీపీ పేర్కొన్నారు. "కొంతకాలం కిందట, సంతానం కలగని దంపతులు సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌ను సంప్రదించగా, డాక్టర్ నమ్రత వారికి పలు పరీక్షలు నిర్వహించి ఐవీఎఫ్ సాధ్యం కాదని, సరోగసీ ద్వారా సంతానం పొందవచ్చని సూచించారు. దీనికి రూ.30 లక్షల ఖర్చు అవుతుందని, విశాఖకు చెందిన ఓ మహిళ సరోగసీకి అంగీకరించిందని చెప్పారు. దంపతుల నుంచి అండం, వీర్యం సేకరించి సరోగసీ చేస్తున్నట్లు నమ్మించారు. అయితే, విశాఖలోని ఓ గర్భిణిని సరోగసీ మదర్‌గా చూపించారు. కొన్నాళ్ల తర్వాత ఆ ఆసుపత్రిలో ఓ శిశువును దంపతులకు అప్పగించారు.
అనుమానం వచ్చిన దంపతులు డీఎన్ఏ పరీక్ష చేయించగా, ఆ శిశువు తమకు చెందినది కాదని తేలింది. నమ్రత అసలు సరోగసీ చేయకుండా, అస్సాంకు చెందిన ఓ మహిళ నుంచి రూ.90 వేలకు శిశువును కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. ఈ విషయంలో డాక్టర్ నమ్రతతో పాటు సెంటర్ సిబ్బంది కూడా సరైన నిపుణులు కాదని, నిబంధనలను ఉల్లంఘించారు. ఈ మోసంలో నమ్రత కుమారుడు జయంత్ కృష్ణ కూడా బాధితులను బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి" అని డీసీపీ వివరించారు.
ఈ ఘటనను డీసీపీ రష్మీ పెరుమాళ్ చైల్డ్ ట్రాఫికింగ్‌గా అభివర్ణించారు. ఈ కేసులో డాక్టర్ నమత్ర సహా 8 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆమె వెల్లడించారు.

# స్కూలు పిల్లల పాఠ్యాంశంగా 'ఆపరేషన్ సిందూర్'

**జూలై 27 ఆంధ్ర ప్రగతి:**




జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడి అనంతరం భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన విషయం తెలిసిందే. సరిహద్దులతోపాటు పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా సైన్యం ఈ ఆపరేషన్ చేపట్టింది. అర్ధరాత్రి పూట 23 నిమిషాల పాటు జరిగిన ఈ ఆపరేషన్ లో మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసినట్లు సైన్యం ప్రకటించింది. ఈ ఆపరేషన్ వివరాలను స్కూలు పిల్లలకు పాఠ్యాంశంగా బోధించాలని కేంద్రం నిర్ణయించింది. దీనిపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గతంలోనే ప్రకటన చేశారు. తాజాగా ఈ విషయంపై నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్ సీఈఆర్టీ) స్పందించింది. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించే ఉద్దేశంతో ఆపరేషన్ సిందూర్ ను సిలబస్ లో చేర్చుతున్నట్లు తెలిపింది. పిల్లలకు జాతీయ భద్రత, సైనిక వ్యూహం, దౌత్యం ప్రాముఖ్యతను బోధించడమే ఈ నిర్ణయం వెనకున్న లక్ష్యమని తెలిపింది. ఇందుకోసం ఎన్ సీఈఆర్టీ ప్రత్యేక మాడ్యూల్‌ను సిద్ధం చేస్తోంది. ఈ మాడ్యూల్‌ను రెండు భాగాలుగా విభజిస్తారు. ఒకటి 3- 8 తరగతుల విద్యార్థుల కోసం, మరొకటి 9 నుండి 12 తరగతుల విద్యార్థుల కోసం రూపొందిస్తారు. ఆదిత్య ఎల్1, చంద్రయాన్ అంతరిక్ష మిషన్లు, ఇటీవల శుభాన్షు శుక్లా 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)'కు వెళ్లిన అంశాలను కొత్త సిలబస్‌లో చేర్చనున్నట్లు అధికారులు తెలిపారు.




కర్ణాటక, మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా కృష్ణా నదిలో నీటి ప్రవాహం పెరిగింది. తద్వారా సుంకేశుల, జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వస్తోంది. ఈ రెండు ప్రాజెక్టుల నుంచి శ్రీశైలంకు 1,02,580 క్యూసెక్కుల వరద వస్తోంది. ప్రస్తుతం శ్రీశైలం ఔట్ ఫ్లో 1,13,115 క్యూసెక్కులుగా నమోదైంది.
ఒక గేటు ద్వారా 26,698 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20 వేల క్యూసెక్కులు విడుదల చేశారు. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,102 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.
శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా... ప్రస్తుతం 882 అడుగుల నీటిమట్టం ఉంది.
శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు. ప్రస్తుతం ప్రాజెక్టులో 198.81 టీఎంసీలు నీరు నిల్వ ఉంది. **– జూలై 27 ఆంధ్ర ప్రగతి:**